వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 30, డిసెంబర్ 2024 16 పేజీలు

## వైద్యసేవలు ప్రణాళికబద్ధంగా విస్తృతపర్చాలి



- నిర్ణీతవ్యవధిలో నివేదికలు అందించాలి
- జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి మల్లిఖార్జునరావు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జిల్లాలో వైద్యసేవలు అందించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి మల్లిఖార్జునరావు తెలిపారు.

16లో...

# ఫీజుల నియంత్రణపై.. ఫోకస్



- కార్యాచరణ ప్రారంభించనున్న మంత్రివర్గ ఉప సంఘం
- ప్రభుత్వానికి నివేదించనున్న విద్యా కమిషన్
- ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేయనున్న మండల స్థాయి అధికారులు
- కేటగిరీల ప్రకారం ప్రైవేటు పాఠశాలల విభజన
- కార్యాచరణ అమలుకు అధికారులు చర్యలు

## పాఠ శాలలపై విద్యాశాఖకే పూర్తి అధికారం

మహబూబాబాద్, ప్రభాతవార్త: ప్రైవేట్ విద్యాసంస్థలపై ప్రభుత్వము దృష్టిసారించింది. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం, అధికారులు నియంత్రణ చర్యలపై దృష్టి సారించారు. మంత్రివర్గ ఉప సంఘం కూడా ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. కార్యాచరణ మాత్రం అమలు జరగలేదు. ఇకపై మండల స్థాయిలో విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో నిరంతరము ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేసేలా విద్యాశాఖ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. కళాశాలలను కూడా జిల్లా స్థాయి అధికారులు తనిఖీ చేయనున్నారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు, లెక్చరర్ లను నియమించి విద్యా బోధన చేయాలి. కానీ చాలా చోట్ల అర్హత లేని వారిని నియమించి తక్కువ వేతనాలను చెల్లిస్తూ విద్యాబోధన చేయిస్తున్న విషయాన్ని విద్యాశాఖ ఉన్నత అధికారులు గుర్తించారు. అంతేకాకుండా నోటు పుస్తకాలు, యూనిఫామ్, టై , బూట్లు తదితర మెటీరియల్ కూడా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారు. ఈ క్రమంలో పెద్ద మొత్తంలో ఫీజు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తుండడంతో విద్యాశాఖ పరిస్థితులను సమీక్షించి నజర్ పెట్టింది. పలు లోపాలు చోటు చేసుకోవడంతో సవరించే పనిలో విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ ఆదేశానుసారం పక్కా కార్యాచరణతో ముందుకు సాగేందుకు సిద్ధమయ్యారు.

2 లో..

# మండలంలో గాలింపు చర్యలు చేపట్టిన అధికారులు



- ఏ ట్రకేలకు ఖానాపూర్ మండలం మీదుగా పాఖాల అడవిలోకి పెద్దపులి
- ఊపిరిపీల్చుకున్న మండల ప్రజలు
- భయాందోళనకు గురికావద్దన్న అధికారులు

నల్లబెల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త గత మూడు రోజులుగా మండలంలోని మేడపల్లి, కొండాపూర్ సమీపంలోని గ్రామాల నుంచి వచ్చిన పెద్దపులి మండలంలోని రుద్రగూడెం, ఒల్లెనర్సయ్యపల్లి, మామిండ్లవీరయ్యపల్లి, నల్లబెల్లి మండల కేంద్రం శివారు నుండి కొండాయిల్‌పల్లి మీదుగా వ్యవసాయ భూముల నుండి పెద్దపులి ...

16లో...

## డ్రగ్స్‌పై పోరాటానికి ప్రతీఒక్కరూ ముందడుగు వేయాలి



16లో...

- డీసీపీ రాజమహేంద్రనాయక్

జనగామటౌన్, డిసెంబరు 29 ప్రభాతవార్త : ప్రతీ ఒక్కరూ డ్రగ్ పై పోరాటం చేయడానికి ముందుకు రావాలని జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ పిలుపునిచ్చారు.

# ఫీజుల నియంత్రణపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్ర విద్యా కమిషన్ నివేదిక సమర్పించేందుకు చర్యలు తీసుకుంటుంది. త్వరలో నివేదికను అందజేయనుంది. అందుకే ముందుగా ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యాశాఖ అధికారులు చర్చించారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రయోజనం కలిగేలా ఫీజులను నియంత్రించేందుకు అన్ని రకాల చర్యలను తీసుకుంటున్నారు. ఇకనుంచి తల్లిదండ్రులు, విద్యాశాఖ అధికారుల సిఫారసుల మేరకు ఫీజులను నిర్ణయించాల్సి ఉంటుంది. మండల స్థాయిలో విద్యాశాఖ అధికారి పాఠశాలలను తనిఖీ చేసి లోపాలు ఉంటే సవరించే చర్యలు చేపడతారు. ఎల్కేజీ నుండి మొదలుకొని ఉన్నత విద్య వరకు ప్రైవేటు విద్యాసంస్థల్లో పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేయటాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తున్నారు. అన్ని కోణాల నుండి పరిశీలించిన ప్రభుత్వము అధికారులు నియంత్రణపై ఫోకస్ పెట్టి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. కొన్ని పాఠశాలల్లో సౌకర్యాలు సక్రమంగా ఉండటం లేదు. అనుభవంతో కూడిన అర్హత కలిగిన ఉపాధ్యాయులు కూడా లేకపోవడం అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో ప్రైవేటు పాఠశాలలను ఆడిట్ పరిధిలోకి తేవాలని భావిస్తున్నారు. ఫీజుల విషయంలో షరతులు కూడా విధించనున్నారు. రాష్ట్ర విద్యా కమిషన్ ప్రభుత్వానికి నివేదిక పంపిన తర్వాత వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఫీజుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం. ఇప్పటినుంచి అధికారులు అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించి ముందుకు సాగేందుకు సిద్ధమవుతున్నారు. అన్ని ప్రైవేటు పాఠశాలలను ఒకేలా పరిగణలోకి తీసుకోవద్దని పరిస్థితులకు అనుగుణంగా ఫీజులు పెంచుకోవడానికి అవకాశం ఇవ్వాలని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు వాదిస్తున్నాయి. ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసే లోపు ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వంతో చర్చించేందుకు సన్నద్ధమవుతుంది. నూతన కోర్సులు ప్రవేశపెట్టడం అందుకు అనుగుణంగా లెక్చరర్స్, ఉపాధ్యాయులను నియమించడం వారు ఎక్కువ వేతనాలను డిమాండ్ చేయడం తదితర సమస్యలు తమను వెంటాడుతున్నాయని ఈ క్రమంలోనే ఫీజులు పెంచుకునే అవకాశం ఇవ్వాలని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు కోరుతున్నాయి. ఇది ఇలా ఉండగా ఈ సంవత్సరం సెప్టెంబర్ 11న రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు చైర్మన్ గా మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత మంత్రివర్గ ఉప సంఘం సమావేశం కాలేదు. వచ్చే విద్యా సంవత్సరం నుండి కట్టుదిట్టంగా ఫీజులను నియంత్రించేందుకు మంత్రివర్గ ఉప సంఘం చర్యలు తీసుకోనుంది. ఫీజుల నియంత్రణకు సంబంధించి సుప్రీంకోర్టు 2016 సెప్టెంబర్ 19న తీర్పునిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని కమిటీలకు మాత్రమే ఫీజులను నియంత్రించే అధికారం ఉందని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వం ఆచార్య తిరుపతిరావు చైర్మన్ గా కమిటీ వేసింది. ఫీజుల నియంత్రణకు సంబంధించి సదరు కమిటీ 2017 డిసెంబర్లో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. 10 శాతం మించకుండా ఏటా ఫీజులు పెంచుకోవచ్చని కమిటీ పేర్కొంది. గత ప్రభుత్వం ఈ నివేదికను బహిర్గతం చేయలేదు. ఈ క్రమంలో గత ప్రభుత్వం పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని 2022 ఏప్రిల్ లో మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించింది. కాగా తిరుపతిరావు కమిటీ సూచించిన వారసులపై ప్రభుత్వము నిర్ణయాన్ని ప్రకటించలేదు. ప్రస్తుతం రాష్ట్ర విద్యాశాఖ అధికారులు నివేదిక ప్రభుత్వానికి పంపిన మీదటే మంత్రివర్గ ఉప సంఘం ఫీజుల నియంత్రణపై నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు మాత్రం ప్రతి సంవత్సరం ఫీజులను 15 పెంచేందుకు అవకాశం ఇవ్వాలని లేని పక్షంలో న్యాయ పోరాటం చేస్తామని అంటున్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి వినతిపత్రం అందజేస్తామని అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే న్యాయపోరాటం చేస్తా మంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఫీజులో నియంత్రణ విషయంలో ప్రభుత్వము గట్టి పట్టుదలతో ఉండ గా ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా అంతే పట్టుదలతో ఉన్నాయి.

# నల్గొండ కలెక్టరేట్ ముందు కొనసాగుతున్న నిరవధిక సమ్మె

### సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్

### 20వ రోజు బతుకమ్మ ఆటలతో నిరసన

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 29** సమగ్ర శిక్ష ఉద్యోగు లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ముందు కొన సాగుతున్న నిరవధిక సమ్మె 20వ రోజుకు చేరింది. ఈరోజు బతుకమ్మ ఆటలతో వారి యొక్క నిరసన తెలిపారు. అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ బొమ్మగాని రాజు మాట్లాడుతూ గత 20 రోజులుగా క్రమశిక్షణతో శాంతియుతంగా మా యొక్క నిరసనలను వివిధ రూపాలలో తెలుపు తున్నప్పటికీ మరియు విద్యా వ్యవస్థలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో, మండల విద్యా వనరుల కేంద్రాలలో, భవిత కేంద్రాలలో, కాంప్లెక్స్ స్థాయిలో, జిల్లాస్థాయిలో అనేక రకాల పనులు, బోధన ఆగిపోయినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా యొక్క న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వెంటనే తమను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. వీరి యొక్క సమ్మెకు మద్దతుగా లీనినీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేపాక వెంకన్న మాదిగ ,లంకపల్లి నగేష్ మాదిగ,గట్టు మల్లన్న, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి భిక్షపతి, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ అబ్దుల్లా, జిల్లా అధ్యక్షులు ఎండీ యూసిఫుద్దీన్, ప్రధాన కార్యదర్శి కోట సింహాద్రి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జి.సత్యనారాయణ, జిల్లా బాధ్యులు మాధవరెడ్డి, దస్తగిరి, సుధీర్ కుమార్, ఎండి జాన్ హాజరై మద్దతు తెలిపారు . రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పుష్పల త, సాయిల్ , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, నాయక్, జానయ్యా, చంద్రమోళి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

### జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31 రోజున విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

### డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్ లు వినియోగిస్తే ఉపేక్షిం

### రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు . నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న సందర్భంగా జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31రోజున జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ (్రడెవింగ్ తనీఖీలు నిర్వహిస్తామని ,నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయినా సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలన్నారు. అలాగే ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డి జే లు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీసుల సూచనలు నిబంధనలు....డిసెంబర్ 31వ తేదీన టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.డిసెంబర్ 31వ తేదీన జిల్లా వ్యాప్తంగా డీజే లు నిషేధం, నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి,కేసులు నమోదు చేస్తాం.మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుందిఇండ్లు , ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్ల వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా0.ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా0.న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం.మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం. పై అంక్షలను ఎవరైన అతిక్రమించి న, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని ఎస్పీ గారు ప్రజలకు సూచించారు.2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు.

### నూతన వధూవరులను

# ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు



**నెక్కొండ, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** మండలంలోని టీకేతండాలో నూతన వదూవరులను టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్రెడ్డి వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. టీకేతండాలో తేజావత్ హరిలాల్ పావని రిసెప్షన్కి టిపిసిసి సభ్యులతో పాటు రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్రెడ్డి, మెట్టునర్సింహారెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్రావు, కృష్ణారెడ్డి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మ గుండంలో పుణ్య స్థానాలు ఆచరించి క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి రెండు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అని ఏర్పాట్లు చేశారు. మాస శివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు..మాస శివరాత్రి సందర్భంగా ఉదయం స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం స్వామివారి కల్యాణ మండపంలో 365 మట్టి ప్రమిదలతో వైభవంగా మహాలింగార్చన గావించారు. లింగార్చనలో భక్తులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఉన్న మాటంటే ఉలుకెందుకు..?

**- సంపాదన పెరిగితే చరిత్ర మారదు..! - కాంగ్రెస్ నాయకులకు సవాల్..**

**- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్..**

**రామగిరి, ప్రభాతవార్త:** దొంగలు దొంగలంటే భుజాలు పునుక్కున్నట్లు ఉన్న మాటంటే కాంగ్రెస్ నాయకులకు అంత ఉలుకెందుకని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్ విమర్శించారు. ఆదివారం సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇద్దరు పోలీస్ అధికారులు కనీసం వార్డు మెంబర్ కూడా కానీ ఒక కాంగ్రెస్ నాయకుని ఇంటికి వెళ్లి శాలువాలు కప్పించుకోవడం ఎంతవరకు సమంజసమని మా నాయకుడు పోలీసులను ప్రశ్నిస్తే పాపం ఈ కాంగ్రెస్ నాయకుని అహం దెబ్బతిన్నట్లున్నదని ఆయన ఎద్దేవా చేశారు. పోలీస్ శాఖ పారదర్శకంగా పనిచేయాలి కానీ అధికార పార్టీ నాయకులకు మోకరిల్లి ఆ శాఖ ప్రతిష్ట దెబ్బతీయొద్దు. తాను శాలువా కప్పిన ఆ ఇద్దరు ఏసీపీలకు తనతో వ్యక్తిగత సంబంధాలున్నాయని చెప్తున్న సదరు నాయకుడు ఆ వ్యక్తిగత సంబంధాలను అడ్డం పెట్టుకునే మాపై అక్రమ కేసులు పెట్టిస్తున్నాడా? అని ప్రశ్నించారు. ఇక సదరు నాయకుడు నిన్నటి రోజున చెప్పదల్చుకున్న విషయం ఏమిటో తెలియలేదని, మా నాయకుడు వామన్రావు కేసు నుండి ఎలా బయటపడ్డాడో నీకు తెల్సినప్పుడు ఇన్ని రోజులు ఎందుకు మౌనంగా ఉంటున్నావో ప్రజలకు వివరించాలన్నారు.ఇక చరిత్ర విషయానికి వస్తే మనకు సంపద పెరిగిన దగ్గర నుండి చరిత్ర మొదలు కాదు, మన చరిత్ర ఏంటో ప్రజలందరికీ తెలుసు. ఇక్కడ ఎవరి కింద ఎవరు పనిచేయరు, అంతా కలిసి పని చేస్తారు. మీకు ఇంకా బానిస లక్షణాలు పోక మా నాయకుని దగ్గర పనిచేసిండు, మా నాయకుని దగ్గర పనిచేసిండని అంగీలు చింపుకునుడు మాని బానిసత్వాన్ని వీడండి. మీ నాయకునికి అధిష్టానం టికెట్ ఇస్తే, మీ నాయకుడు మండల స్థాయి స్థానిక సంస్థల అభ్యర్థులకు టికెట్లిస్తడు, మండల స్థాయి నాయకులు గ్రామస్థాయి వారికి టికెట్లిస్తరు అంత మాత్రాన ఒకరి దగ్గర ఒకరు పనిచేసినట్లు కాదు అంతా కలిసి పనిచేసినట్లు, ముందు ఆ బానిసత్వం వీడండి అని అన్నారు. నువ్వు వ్యక్తిగతంగా మాట్లాడుదామంటే వ్యక్తిగతంగా, రాజకీయంగా మాట్లాడుదామంటే రాజకీయంగా మాట్లాడుదాం మేము దేనికైనా సిద్ధమే.. కానీ అధికార మదంతో రెచ్చిపోతే అధికారం పోయిన తర్వాత ఆగం అయితరనే విషయాన్ని గుర్తెరిగి మాట్లాడాలి. నీ మీద అంత ప్రేమున్న మీ నాయకుడు కార్పోరేషన్ పదవుల్లో నీకు కూడా అవకాశం ఇస్తే ఈ ప్రశ్నే ఉత్పన్నం కాకపోవు కదా.. నీ అక్కసును మా నాయకుని మీద కాకుండా పదేండ్ల నుండి నేను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పనిచేసినా నన్నెవరూ గుర్తిస్తలేరు సారూ నాకు కార్పోరేషన్ ఇవ్వండ్రి అని కొట్లాడు. ఈ విలేకరుల సమావేశంలో బీఆరెస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్, రైతుబంధు అధ్యక్షుడు మాధరవేణి కుమార్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, నాయకులు కొండవేన ఓదెలు, మేడగొని రాజన్న, ఆసం తిరుపతి, బాద్రపు ప్రశాంత్, గద్దల శంకర్, మట్ట రాజు, కాట అనిల్, ఇజ్జగిరి సాకేత్, బండి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గురువుకు నివాళ్ళర్పించినా ఎంపి రవిచంద్ర

*ఇనుగుర్తి,డిసెంబర్ 29, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఇనుగుర్తి వాస్తవ్యులు విశ్రాంత ఉపాధ్యాయులు చింతాపట్టణ గోమరం శ్రీనివాసచార్యులు ఆదివారం తెల్లవారు ఝామున మృతి చెందారు.ఈ విషాదవార్త తెలిసిన వెంటనే శిష్యుడు,ప్రస్తుతం ఎంపి వద్దిరాజు రవిచంద్ర తన పెద్దన్న వద్దిరాజు కిషన్‌తో కలిసి హనుమకొండలోని కెఎల్ఎన్‌రెడ్డి కాలనీ గణేష్ రెసిడెన్సిలోని మృతుడైన గురువు నివాసానికి చేరుకుని గురువు శ్రీనివాసాచార్యులు భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళ్ళర్పించి,గురువు సతీమణి పద్మావతి,కుమారులు రవిబాబు, హరిబాబు, కుమార్తెలు శశికళ,విజయలక్ష్మి,వైజయంతిలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కాగ ఎంపి వెంట పరామర్శించిన వారిలో ఇనుగుర్తి వాస్తవ్యులు వేం రామచంద్రరెడ్డి,వెంకట్‌రెడ్డి,జనార్దన్‌రెడ్డి,ఓం ప్రకాష్ తదితర ప్రముఖులున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మెళనం

*ఇనుగుర్తి,డిసెంబర్ 29, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల 1980..81బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మెళనంను మండల కేంద్రంలో నిర్వహించుకున్నారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు అందరూ 43మంది విద్యార్థుల వారు విద్యార్థి దశలోని మధురమైన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం వేదికపై గురువులనను సన్మానించారు.సమావేశంలో బాగంగా పూర్వ విద్యార్థులు మృతులైన తన బాల్య మిత్రులను,మృతులైన చదువు చెప్పిన గురువులను స్మరించుకుని సంతాపం వ్యక్తం చేసి, నివాళ్ళర్పించారు. పూర్వ విద్యార్థులు కన్నా వెంకటనారాయణ, వద్దిరాజు దేవేందర్,బైరు బాలయ్యా,గుజ్జునూరి బాబురావు,బైరు నర్సయ్యా,పోలోజు వ్యాకరణచారీ,బత్తెం సోమయ్యా,తాళ్ళపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు చిన్నగూడూరు విద్యార్థి

*చిన్నగూడూరు,డిసెంబర్29,ప్రభాతవార్త:*



సిఎం కప్ క్రీడల్లో భాగంగా ఈ నెల 19,20,21తేదీల్లో మహబూబాబాద్‌లో జరిగిన జిల్లాస్థాయి క్రీడల్లో ఖోఖో పురుషుల విభాగంలో చిన్నగూడూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి పులి చందు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జక్కి నాగేశ్వరరావు ఆదివారం తెలిపారు. విద్యార్థి ఈ నెల 30,31, జనవరి 1,2తేదీల్లో వరంగల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ రవికుమార్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు అభినందించారు.

## కన్నుల పండువగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

### -నగర సంకీర్తనలో అయ్యప్పస్వామి

### శరణుఘోశులతో భక్తిపరవశమైన ప్రధానపురవీధులు

*గార్ల, డిసెంబర్29 ప్రభాతవార్త:*



హరిహరసుతుడు మణికంఠ స్వామి మహాపడిపూజ మండల కేంద్రంలో అయ్యప్ప మాలధారణ స్వాములతో గురుస్వాములు అత్యంతవైభవంగా, కన్నుల పండువగా జరుపుకున్నారు. శ్రీధర్మశాస్త్ర పీఠం ఆద్వర్యంలో గురుస్వాములు, 12మంది కన్నేస్వాములు మొత్తం 38మంది అయ్యప్ప మాలధారణ స్వాములు స్థానిక శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో అయ్యప్ప పీఠం ఏర్పాటు చేసుకొని నిత్యం సూర్యోదయం ముందు తెల్లవారుజామున, మద్యాహ్నాం బిక్షంకు ముందు, సూర్యస్థమయం తరువాత చన్నీటి స్నానాన్ని ఆచరించి నిష్ఠగా పూజలు నిర్వహిస్తు, సాత్విక ఆహారం తీసుకుంటు 41రోజులు కఠిన నియమాలను పాటిస్తు నిష్టగా పూజలు నిర్వహించాల్సి ఉంటుంది. స్థానిక శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయ ఆవరణంలో శనివారం రాత్రి అయ్యప్ప మాలధారణ స్వాములు అరటిమట్టలతో గణపతి, కుమారస్వామి, అయ్యప్పస్వామి,వివిధ రకాల దేవతామూర్తులకు ప్రత్యేక గుళ్ళు నిర్మించి వివిధ రకాల పూలతో, రంగు రంగుల దీపకాంతులతో అట్టహాసంగా అలంకరించారు. ఈమహపడిపూజకు గురుస్వాములు వెంపటి దుర్గాప్రసాద్‌స్వామి, తోడేటి విజయ రాముడు, తానం కొండల్‌రెడ్డి స్వామి, వల్లపుదాసు వెంకటేశ్వర్లు స్వామి, తాళ్ళూరి రవీందర్‌స్వామి, వీరబత్తిని రాముస్వామి, రమేష్‌స్వాములు 12మంది అయ్యప్ప కన్నెస్వాములతో అయ్యప్ప స్వామికి వివిధరకాల పండ్ల రసాలతో ప్రత్యేక అభిషేకాలతో పడిపూజలు భక్తిశ్రద్ధలతో నిష్ఠగా నిర్వహించారు. అయ్యప్ప భజన బృందంతో పాటు అయ్యప్ప మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొనడం భక్తితో కూడిన అలంకరణగా మారింది. భక్త భజన మండలి ముక్కోటి దేవతా మూర్తులను ఒక్కొక్కరిని గానామృతంతో తలుచుకుంటు ఆలపించిన పాటలతో భక్తులు భక్తిపరవశంలో మునిగిపోయారు. తొలుత గురుస్వాములు, అయ్యప్పస్వాములు శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయం నుండి మణికంఠస్వామిని తలమీదభూని మండల కేంద్రంలోని ప్రధానపురవీధుల గుండా నగర సంకీర్తన భక్తిగా నిర్వహించగా అయ్యప్ప శరణుఘోశులతో ప్రధానపురవీధులు భక్తిపరవశమైనాయి. ఈకార్యక్రమంలో గురుస్వాములు వెంపటి దుర్గాప్రసాద్‌స్వామి, తోడేటి విజయరాముడు స్వామి, తానం కొండల్‌రెడ్డిస్వామి, వల్లపుదాసువెంకటేశ్వర్లుస్వామి, తాళ్ళూరి రవీందర్‌స్వామి, వీరబత్తిని రాముస్వామి, బాణోత్‌రమేష్‌స్వామి స్వాములు పసుపులేటి రమేష్‌స్వామి, కిషోర్‌స్వామి, అరుణ్‌స్వామి, మండా శ్రీనుస్వామి, వాసుస్వామి, రోహిత్‌స్వామి. అభిరాంస్వామి, భక్తులు, జయశంకర్, సంతోష్, శ్రీకాంత్, మహిళాభక్తులు, తదితరులు తదితరులున్నారు.

## ఎస్సీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ బదిలీ

*మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 29 :*



మణుగూరు లోని అశోక్ నగర్ ఎస్సీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్ ను పలు వివాదాల దృష్ట్యా ఉన్నతాధికారులు భద్రాచలం కు బదిలీ చేశారు..వార్డెన్ శ్రీనివాస్ వసతి గృహంలో విద్యార్థులకు అందుబాటులో ఉండకపోవడం, బయటి వ్యక్తులను అక్కడ ఉంచడం, నిత్యం వసతి గృహంలో సిబ్బందితో గొడవలు పెట్టుకున్న సంఘటనలు అనేకం జరిగాయి.. ఈ క్రమంలో వసతి గృహ వివాదాలపై జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వార్డెన్ ను భద్రాచలం కు బదిలీ చేశారు..ఈ నేపథ్యంలో బదిలీ ఉత్తర్వులను తీసుకోవడానికి వార్డెన్ నిరాకరించడంతో ఆదివారం ఉదయం ఏఎస్ డబ్ల్యూ వో ఆదేశాల మేరకు ఎస్సీ కార్యాలయంలో పని చేసే దినేష్ అనే వ్యక్తి మణుగూరు లోని వసతి గృహానికి వచ్చి బదిలీ ఉత్తర్వులను వా2ర్డెన్ గదికి అంటించి వెళ్ళాడు..ఈ విషయం పై ఏ ఎస్ డబ్ల్యూ వో హనుమంతరావు ను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ... పలు వివాదాల కారణంగా వా2ర్డెన్ శ్రీనివాస్ ని బదిలీ చేసిన మాట వాస్తవమేనని, అతని స్థానంలో మరొకరిని ఇంచార్జి గా నియమించడం జరిగిందని తెలిపారు.

# తొర్రూరు వార్త

## తొలగని ముసుగు

*చిన్నగూడూరు,డిసెంబర్29,ప్రభాతవార్త*



మండలంలోని జయ్యారం గ్రామంలోని శిలాఫలకానికి గత అసెంబ్లి ఎన్నికల కోడ్ సమయంలో వేసిన ముసుగు ఎన్నికలు ముగిసి సంవత్సరం పూర్తి అయినా తొలగించలేదంటూ గ్రామస్థులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. జయ్యారం గ్రామ ప్రధాన రహదారిలో ఉన్న శిలాఫలకాన్ని రోజు ప్రభుత్వ అధికారులు చూస్తూ తమకేం తెలియదన్నట్లు వెళ్లిపోతున్నారు. ఎన్నికలు పూర్తి అయి సంవత్సరం గడిచినా ముసుగును తొలగించకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

## జిల్లాకోర్టు ఏజిపిగా గార్లమండల పద్మశాలి ముద్దుబిడ్డ సునిత నియామకం

*గార్ల, డిసెంబర్29 ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లా కోర్టు నందు అసిస్టెంట్ గవర్నమెంటు ప్లీడరు(ఏజిపి)గా మండల పరిధి ముల్కనూరు పంచాయితీ గుంపెళ్ళగూడెం గ్రామానికి చెందిన పద్మశాలి ముద్దుబిడ్డ తాటిపాముల సునితను నియమిస్తు రాష్ట్రప్రభుత్వ పక్షాన న్యాయశాఖ ఉత్తర్వులు జారిచేశారు. తాటిపాముల సునిత జిల్లా కోర్టులో గత పదిసంవత్సరాల నుండి పనిచేస్తున్నట్లు ఏజిపిగా నియమితులైన సునిత పెర్కొన్నారు. గత 10సంవత్సరాలుగా నిరుపేదలకు తనవంతుగా ఉచితంగా కేసులను న్యాయపరంగా వాధించి పరిష్కరించి ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందని, భవిష్యత్‌లో కూడ తన బాధ్యతను నిర్వర్తిస్తానని సునిత తెలిపారు. గార్లమండలానికి చెందిన ఒక మహిళ జిల్లాకోర్టులో లాయరుగా పనిచేస్తు అసిస్టెంట్ గవర్నమెంటు ప్లీడరుగా నియామకం కావడం పట్ల పద్మశాలి సంఘం జిల్లా అద్యక్షులు వేముల వెంకన్న, జిల్లా ప్రధానకార్యదర్శి, గార్లమండల అద్యక్షులు అలవాల రామకృష్ణ, మండల పద్మశాలి సంఘం గౌరవ అద్యక్షులు కోట ఉత్తరయ్యా, గంజి.రాంబాబు, మండల కోశాధికారి గుంపెళ్ళగూడెం గ్రామానికి చెందిన ఎలగం హుస్సేన్, మండల కార్యదర్శి దార్నం ముత్తయ్యా, సభ్యులు చిలకనరసయ్యా, వీరబత్తిని శ్రీనివాస్, జంగం శ్రీనివాస్, చిలక శ్రీనివాస్, మాచర్ల సుందర్‌కుమార్, వూరుగొండ పాండు, మెరుగు దుర్గాప్రసాద్, నాగేశ్వరావు, బేతి వెంకటేశ్వర్లు, ఎలగం సత్యనారాయణ, మాద సత్యనారాయణ, మాద రమణ, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మాజిజడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, మాజిఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్, ఎస్సై షేక్ రియాజ్‌పాష, ఎంఈఓ మంకిడి వీరభద్రరావు, మండల ఉపాద్యాయులు, గుంపెళ్ళగూడెం గ్రామపెద్దలు, తదితరులు హర్షంవ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## 18వ పడి వెంకటేశ్వర్లు గురుస్వామికి ఘన సత్కారం

*గార్ల, డిసెంబర్29 ప్రభాతవార్త:*

శ్రీధర్మశాస్త్ర పీఠం ఆద్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో అయ్యప్ప గరుస్వాములు, స్వాములు కలిసి ఏర్పాటు చేసుకున్న పీఠం వద్ద శనివారం రాత్రి పదునెట్టాంబడీ ఏర్పాటు చేసిన మహాపడి పూజకార్యక్రమంలో 18వసారి (18వ పడి) మాలధారణ ధరించిన వల్లపుదాసు వెంకటేశ్వర్లు గురుస్వామికి దర్మపత్ని సునిత,లకు కలిపి శ్రీధర్మశాస్త్ర పీఠం గురుస్వాములు, స్వాములు, సభ్యుల ఆద్వర్యంలో పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి గౌరవించారు. తొలుత పీఠం ఆద్వర్యంలో స్వాములు నగరసంకీర్తన నిర్వహించి, అనంతరం మహపడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు గురుస్వామి 18వ పడి మాలధారణ ధరించడం మండలానికే గర్వకారణమని, అయ్యప్ప కరుణించడం, 18సార్లు మాలధారణకు అవకాశం లభించడం జన్మదన్యమని గురుస్వాములు కొనియాడారు. స్వాములు దుర్గాప్రసాద్‌స్వామి, విజయరాముడు స్వామి, కొండల్‌రెడ్డిస్వామి, రవీందర్‌స్వామి, రాముస్వామి, ఉపేందర్‌స్వామి, రమేష్‌స్వామి, మండాశ్రీనుస్వామి, అరుణ్‌స్వామి, తదితరులున్నారు.




# దూప దీప నైవేద్యం కోసం చేయూత

*కాటారం, డిసెంబర్ 28, ప్రభాతవార్త*



సీనియర్ జర్నలిస్ట్ వేముల బోర్రాజు సోదరుడు కీ.శే వేముల శ్రీశైలం కుమారులు వేముల గౌతం, వేముల గౌరవ్ సాఫ్ట్ వేర్ గారేపెల్లి ధర్మశాస్త్ర దేవాలయానికి దూప, ధీప, నైవేద్యానికి రూ.5016 లు సమర్పించినట్లు తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ బోర్రన్న సహకారం, సూచనల మేరకు అందించడం జరిగిందని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి

## ఎంపీడీవో ఎల్ భాస్కర్

*గణపురం డిసెంబర్ 29 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతంగా చేయాలని ఎంపీడీవో భాస్కర్ అన్నారు. మండలంలోని బుద్దారం గ్రామాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... సర్వేను తప్పులు లేకుండా జాగ్రత్తగా చేయాలని సర్వే చేస్తున్న సిబ్బందికి సూచించారు. ప్రజలందరూ అధికారులకు పూర్తిగా సహకరించి అడిగిన పత్రాలను ఇవ్వాలన్నారు. దూర ప్రాంతంలో ఉన్న ప్రజలు సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి హేమంత్, సీసీ బాబా, ఫీల్డ్ అసిస్టెంట్ సారంగం కారోబార్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థి అభిరామ్

*గణపురం డిసెంబర్ 29 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ 2024 సైక్లింగ్ పోటీల్లో భాగంగా రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల విద్యార్థి పసునూటి అభిరామ్ ఆదివారం పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. తుక్కుగూడలోని మహేశ్వరంలో అండర్ 16 విభాగంలో 10 కిలోమీటర్ల సైక్లింగ్ పోటీల్లో పాల్గొన్నాడు.ఈనెల సీఎం కప్ లో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో పాల్గొన్నాడు.




# క్రీడల్లో గెలుపు ఓటమీలు సహజం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

*చిట్యాల, డిసెంబర్, 29 ప్రభాతవార్త :*



క్రీడల్లో గెలుపు ఓటమీ లు సహజమని, నేటి ఓటమినీ రేపటి గెలుపు కోసం పునాదులు వేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ క్రీడోత్స వాలు ఆదివారం ముగిశాయి. అనంతరం మండల అధ్యక్షుడు గూ ట్ల తిరుపతి అధ్యక్షతన జరిగిన బహుమతుల ప్రధానోత్స వ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై మాట్లాడారు. క్రీడల వల్ల శరీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసం అలబడు తుందని చెప్పారు. అనంతరం విన్నర్లకు రూ 10 వేల నగదు తో పాటు మెమోటో, రన్నర్లకు రూ 5 వేల తోపాటు మెమెంటోల్ల అందజేశారు. సమావేశంలో మార్కెట్ చైర్పర్సన్ ఉమ్మడి శ్రీదేవి, జిల్లా మండల ముకిరాల మధువంశీకృష్ణ, గాజర్ల అశోక్, చిలుకల రాజ కొమురయ్య, గడ్డం కొమురయ్య, ఒరం సమ్మయ్య, దొడ్డి కిష్టయ్య, ఎండి రాజ్ మహమ్మద్, గంగాధరి రవీందర్, చిలుముల రాజమౌళి, మార్కండేయ, కోడెల సమ్మయ్య, నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# చిట్యాల లో డ్రగ్స్ కలకలం

## చోద్యం చూస్తున్న అధికారులు

*చిట్యాల, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*



చిట్యాల మండల కేంద్రంలో యువత డ్రగ్స్ మత్తులో తూలుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. డ్రగ్స్ నియంత్రణలో సంబంధిత శాఖ అధికారులు నిద్రమత్తులో ఉండి నియంత్రణలో పూర్తిగా వైఫల్యం చెందారని మండల ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. మండల కేంద్రంలోని ప్రధాన రహస్య ప్రాంతాలలో యువత నిత్యం సాయంత్రం వేళల్లో డ్రగ్స్ తీసుకొని ప్యాకెట్లను పడ వేసిన ఆనవాళ్లు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. జిల్లా, మండల అధికారులు డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సులు నిర్వహించినప్పటికీ , అదుపు చేయడం లో పూర్తిగా వైఫల్యం చెందారని ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ జిల్లా అధికారుల స్పందించి డ్రగ్స్ నియంత్రణపై నిఘా కనబరచి, నివారించాలని మండల ప్రజలు పోతున్నారు.

# దూత్‌పల్లిలో చోరి

## బంగారం, నగదు అపహరణ

## పోలీస్ స్టేషన్ ఫిర్యాదు

*చిట్యాల, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*

మండలంలోని దూత్పల్లి గ్రామంలో ఆదివారం గుర్తుతెలి యని వ్యక్తులు ముక్కెర సారయ్య ఇంట్లో చోరీకి పాల్పడినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. మధ్యాహ్నం సమయంలో ఇంట్లో ఎవరూ లేరు సమయంలో సారయ్య ఇంట్లో చొరబడి 20 తులాల బంగారం, రూ 90 వేల నగదును అపహరించుకుపోయినట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29 :*

మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని హనుమాన్ గార్డెన్స్ ల ఆదివారం నిర్వహించిన సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి-సుధారాణిల మనవడు ధృతిక్ ఆర్జవ్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, సామా శ్రీనివాసరెడ్డి, కూచిపూడి బాబు, గాండ్ల సురేష్, పాతూరి వెంకన్న, యూటి రెడ్డి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామికి అష్టోత్తర పుష్పయాగం

*గార్ల, డిసెంబర్29 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని శ్రీవేటవెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామికి ఆలయ అర్చకులు భక్తులతో భక్తిశ్రద్దలతో వైభవంగా అష్టోత్తర పుష్పయాగం నిర్వహించారు. ధనుర్మాస ప్రతమహోత్స వాలను పురస్కరించుకొని ఆదివారం ఆలయంలో అర్చకులు రామాయణం రామాచార్యులు స్వామి, అచ్యుతానందాస్వామి ఉదయం 5గంటలకు అమ్మవారలకు వేదమంత్రోత్స రణాలతో తారువవై సేవాకాలం, నివేదన మంగళశాసనం, పాశురవిన్నపం, అభిషేకాలు చేసి పట్టువస్త్రాలు సమర్పించి గంధం, పసుపు, కుంకులు సమర్పించి వివిధ రకాల పూలతో ఘనంగా అలంకరించి పూజామండపంలోకి వేంచేంపు చేసినారు. 10గంటలకు భక్తులు వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, అల్లుడు కూతురు ఉప్పల హరీష్‌కుమార్, అనుప్రియ, పిల్లలు సాయిమణికంఠ, శ్రావణి,లతో కలిసి స్వామిఅమ్మవారలకు అర్చకులు వేదమంత్రోత్స రణాల మధ్య పసుపు, కుంకుమలు, 58కేజీల 18రకాలు కలిగిన వివిధ రకాల పూలను సమర్పిస్తు భక్తిగా పుష్పయాగం చేశారు. ఈసందర్భంగా అర్చకులు రామాయణం రామాచార్యులు మాట్లాడుతు మాసానాం మార్గశిర్షోహం మార్గశిర మాసం కన్నా గొప్పది మరేది లేదని సాక్షాత్తు శ్రీకృష్ణ భగవానుడు అన్నారని తెలిపారు. సూర్యభగవానుడు ధనస్సు రాశిలో ప్రవేశించిన రోజును ధనస్సుసంక్రాంతిగా పిలుస్తారని, నెలరోజులు చేసే దీక్షను శ్రీవ్రతం అంటారన్నారు. గోదాదేవి అమ్మవారు శ్రీవ్రతంను ఆచరించి నెలరోజులు రోజుకు ఒక్కద్రావిడ పాశురంస్వామి వారికి విన్నపం చేసి మోక్షప్రాప్తి పొందిందని, అలానే వివాహం కాని ఆడపిల్లలు శ్రీవ్రతం చేసినా చక్కటి వరుడితో కళ్యాణం జరుగుతుందని, ఈమాసంలో అసత్యములు ఆడక, ధర్మమార్గంలోనే నడుస్తు స్వామివారి కృపకు ప్రాప్తులవుతారని సూచించారు. ఈకార్యక్రమంలో భక్తులు పుల్లఖండం రమేష్‌బాబు, పర్చూరి కుటుంబరావు, కనకలక్ష్మీ, పుల్లఖండం వేణుగోపాల్, పుల్లఖండం సతీష్, పుల్లఖండం విద్యాసాగర్, చారిగొల్ల రవిదంపతులు, అత్తులూరి సత్యం రమాదేవి, అత్తులూరి భాస్కర్ దంపతులు, పబ్బిశెట్టి రంగారావు, తరంగిణి, కొదుమూరి రాకేష్ శ్రావణి దంపతులు, ప్రవీణ, హేమ, జక్కుల పాండురంగారావు భజనమండలి బృందం, మందనపు భాస్కర్‌రావు, కమల్అగ్రవాల్, శీలంశెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధిపై అవగాహన పెంచుకోవాలి

## - మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ బి.శివకుమార్

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29 :*



ప్రతిఒక్కరు క్షయవ్యాధిపై అవగాహన పెంచుకొని దాన్ని పూర్తిగా నిర్మూలించడంలో సహకరించాలని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ బి.శివకుమార్ అన్నారు. ఆయన ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. దేశంలో క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగసామ్యంతో వందరోజుల ముమ్మరకృషి కార్యక్రమం నిక్షయ్‌సివిర్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా వైద్యసిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఎంపికచేసిన క్షయవ్యాధి తీవ్రంగా ఉన్న 347జిల్లాల్లో తెలంగాణ రాష్ట్రంలో 9జిల్లాలు ఉన్నాయని అందులో భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఒకటని అన్నారు. ప్రతి ఒక్కరూ క్షయవ్యాధిపై చర్చించుకని అవగాహన పెంచుకుని దానిని పూర్తిగా నిర్మిలించడంలో సహకరించాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో క్షయవ్యాధికి మందులు వాడే ప్రతి వ్యాధిగ్రస్తునికి వ్యాధి దగ్గేవరకు నిరంతరం సూచనలు సలహాలు ఇవ్వడం తోపాటు పోషకాహారం నిమిత్తం మందులు వాడే కాలానికి ప్రతి నెల రూ.1000 వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవి పిఆర్టియు టీఎస్

*ప్రభాత వార్త హనుమకొండ (విద్య విభాగం) డిసెంబర్ 29:*



సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించాలిహనుమకొండ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ (ఏకశిలా పార్కు ) వద్ద హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు ఎండి షఫీ, డి శ్రీధర్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె శిబిరాన్ని పిఆర్టియు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు, టిపిసిసి అధికార ప్రతినిధి, ఎమ్మెల్సీ కాంటెస్టింగ్ టెస్టింగ్ అభ్యర్థి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా పాఠశాల విద్యాశాఖ లో బడుగు బలహీన వర్గాలు చదువుతున్న విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల బడుగు బలహీన వర్గాలు చదువుతున్న విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్న విషయం అందరికీ తెలిసిందే, వారి సంక్షేమం కోసం వారు విద్యాశాఖలో విలీనం అయ్యే విధంగా రెండు దశాబ్దాలుగా కృషి చేస్తున్నానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అప్పటి టీపీసీసీ అధ్యక్షుని హోదాలో మీ సమస్యల పరిష్కారానికి మీకు ఇచ్చిన మాట ప్రకారం మీ సమస్యలు పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. మేము కూడా విద్యాశాఖలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను విలీనం చేయడానికి పలుమార్లు అభ్యర్థిస్తూ సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. వీలైనంత త్వరలో మీ సమస్యలు పరిష్కరించాలని, మీరు విద్యాశాఖలో విలీనం అయ్యే విధంగా ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ రావాలని ఆకాంక్షించారు. హర్షవర్ధన్ రెడ్డి వెంట హన్మకొండ, వరంగల్ జిల్లాల పిఆర్టియు తెలంగాణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శితో పాటు బాధ్యులందరూ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సీఎం కప్ లో హనుమకొండ విజయభేరి

## బ్యాడ్మింటన్ లో 6స్వర్ణాలు

## హ్యాండ్ బాల్ విజేత ఉమ్మడి వరంగల్

*ప్రభాతవార్త సుబేదారి:*



రాష్ట్రస్థాయి సీఎంకప్ పోటీలో హనుమకొండ షట్లర్లు ఆరు స్వర్ణాలు సాధించి విజయభేరి మ్రోగించారు. హనుమకొండ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం జరిగిన ఈ పోటీల్లో బాలికల అండర్ 19 విభాగంలో ఎం.కీర్తి (హనుమకొండ) స్వర్ణం కైవసం చేసుకోగా, ఏ. బాల మన్విత రెడ్డి (రంగారెడ్డి) రజతం, కే నయనిక రెడ్డి(సూర్యాపేట) కాంస్య పతకం సాధించారు. బాలుర విభాగంలో కె.అఖిల్ రావ్ (హనుమకొండ) స్వర్ణం సాధించగా, అబ్దుల్ రజాక్ బేగ్ (హైదరాబాద్) రజతం, అలీ సిద్ధిక్ (వరంగల్) కాంస్యం సాధించారు. బాలికల డబుల్స్ విభాగంలో ఎం పూజిత, ని ఖితారావు (హనుమకొండ), నేత్ర సాల్ల, ఆకుల శ్రావ్య (మేడ్చల్ మల్కాజ్గిరి), జి అన్వి రెడ్డి, కేనైనిక రెడ్డి (సూర్యాపేట) బాలురలో అఖిల్ రావు ,ఎం అజయ్ కార్తిక్ (హనుమకొండ), సిహెచ్ వినయ్ సహస్ర్ రెడ్డి (రంగారెడ్డి), ఏం .మోహన్ కృష్ణ, కే .పార్థసారథి ( భద్రాద్రి కొత్తగూడెం), మిక్స్ డ్ డబుల్స్ లో ఎం అజయ్ కార్తిక్, ఎం కీర్తి (హనుమకొండ) సిహెచ్ వినయ్, జీ సంజన (రంగారెడ్డి), ఏం అనురాగ్, శర్మ అనురాధ సింధు (హైదరాబాద్) లు వరుస స్థానాల్లో నిలిచారు. అండర్ 15 విభాగంలో.. బాలికల సింగిల్స్ లో అవినీ విక్రమ్ గోవింద్ (రంగారెడ్డి), భూక్య రిత్విక శ్రీ భద్రాద్రి (కొత్తగూడెం), శ్రీ దేవిక ఆదిత్య (మేడ్చల్ మల్కాజ్గిరి) బాలుర సింగిల్స్ లో పుప్పాల క్రిషవ్(హైదరాబాద్) చిన్మయి వాంకడే (రంగారెడ్డి) బి అక్షత్ రెడ్డి ( మేడ్చల్ మల్కాజ్గిరి) బాలికల డబుల్స్ లో హర్షిత పృథ్వి పి. అన్య (మేడ్చల్ మల్కాజ్గిరి), లిల్లీ గ్రేస్, తేజస్విని (నల్గొండ) సిహెచ్ కశ్యపి, పి. గాయత్రి (రంగారెడ్డి) బాలుర డబుల్స్ లో ఎస్ అక్షయ్ కుమార్, శ్రీ చైతన్ శౌర్య (హనుమకొండ), చరణ్, విజయ్ బ్రహ్మిత్( మేడ్చల్ మల్కాజ్గిరి) చిన్మయి వంఖడే ,రామ్ ప్రతీత్ (రంగారెడ్డి) మిక్స్ డ్ డబుల్ స్లో బి అక్షత్ రెడ్డి శ్రీదేవిక ఆదిశ్య(మేడ్చల్ మల్కాజ్గిరి), పి. అక్షిత్ రెడ్డి ,జి .చందన (నల్గొండ), ఎన్. రోహిత్ కుమార్, భూక్య రిత్విక శ్రీ (భద్రాద్రి కొత్తగూడెం)లు వరుసగా స్వర్ణ ,రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు.హ్యాండ్ బాల్ విజేత వరంగల్ ... బాలుర హ్యాండ్ బాల్ విభాగంలో ఉమ్మడి వరంగల్ జట్టు బాలికలలో అదిలాబాద్ జట్లు స్వర్ణ పతకాలు సాధించాయి. బాలికలలో వరంగల్ రజతం, రంగారెడ్డి కాంస్యపతకాలు గెలుచుకోగా, బాలురలు మహబూబ్నగర్ రజతం, కరీంనగర్ లు కాంస్య పతకాలు సాధించాయి.సెపక్ తక్రాలో.. హైదరాబాద్ జట్టు పురుషులు ,మహిళల సెపక్ తక్రా లో స్వర్ణ పతకాలు సాధించాయి. మహిళల లో కామారెడ్డి రజతం నిజామాబాద్ కాంస్య పతకాలు సాధించాయి. పురుషులలో రంగారెడ్డి రజతం, అసిఫాబాద్ కాస్య పతకం సాధించాయి.

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశాలకు 18 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం

## పిఎఫ్,ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలి

*డిసెంబర్ 29, ప్రభాతవార్త బాలసముద్రం :*



ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశలకు రాష్ట్ర ప్రభుత్వం 18 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిసెంబర్ 15 నుండి ప్రారంభమైన రాష్ట్ర బస్సు జాత ఆదివారం హనుమకొండ కు చేరుకుంది. ఈ సందర్భంగా హనుమకొండ లోని వేయిస్తంభాల గుడి నుండి హనుమకొండ చౌరస్తా అశోక జంక్షన్ మీదుగా పబ్లిక్ గార్డెన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని పర్మినెంట్ చేయాలని సిఐటియు జిందాబాద్ ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి అంటూ పెద్ద ఎత్తున ప్రదర్శనలో ఆశా వర్కర్లు నినాదాలు చేశారు ప్రదర్శన అనంతరం పబ్లిక్ గార్డెన్ లోని నేరెళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆశల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని గత బిఆర్ఎస్ పాలనకంటే తాము అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఆశలకు వేతనాలు పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిందని ఆశల ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని ఆమె విమర్శించారు పారితోష్కం లేని అనేక పనులను ఆశలతో రాష్ట్ర ప్రభుత్వం చేపిస్తున్నదని సబ్ సెంటర్స్ క్లీన్ చేయడం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సబ్ సెంటర్ డ్యూటీలు బిపి షుగర్ టెస్టులు చేయడం ఎన్సిడి బుక్స్ రాయడం లాంటి సమస్యలను చేపిస్తుందని ఇది సరైనది కాదని ఆమె అన్నారు సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు మార్గం తప్ప మరొకటి కాదని ఆశలంతా ఐక్యంగా ఉండి ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు. ఆశాల హక్కులను కాలరాస్తున్న బిజెపిసిపిఎం జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డికరోనాకాలంలో ఆశాల శ్రమను గుర్తించి డబ్ల్యూహెచ్ఓ గ్లోబల్ లీడర్స్ అని ఆశలకు అవార్డును ప్రకటించింది కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నేటికీ ఆశాల శ్రమను గుర్తించడం లేదని పైగా ఎన్ హెచ్ ఆర్ ఎం స్కీములకు బడ్జెట్ తగ్గిస్తూ కేంద్రం వాటా ఆశాలకు 3వేల రూపాయలు మాత్రమే పారితోషకాలు చెల్లిస్తుందని పెరిగిన ధరలకు అనుగుణంగా ఆశాలకు కనీస వేతనం నిర్ణయించాల్సిన కేంద్ర ప్రభుత్వం అది చేయడం లేదని 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడు లను తెచ్చిందని సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా చేసిందని ప్రభాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు రాగుల రమేష్ టి ఉప్పలయ్య ముక్కెర రామస్వామి బొట్ల చక్రపాణి బి సంపత్ ఆశాల యూనియన్ నాయకులు కే పద్మ జె శ్వేత చైతన్య ఈ శోభ శ్రీవాణి పద్మ పుత్తిలి రాజేశ్వరి రమ నీరజ లతోపాటు అందలాదిమంది ఆశాలు పాల్గొన్నారు.




# ఆశా బస్ జాతా పోస్టర్ ఆవిష్కర29న జరిగే సభను జయప్రదం చేయండి

## ఆశా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి

*డిసెంబర్ 29, ప్రభాతవార్త బాలసముద్రం :*



ఆశా యూనియన్ రాష్ట్ర బస్ జాతాను జయప్రదం చేయాలని కోరుతూ హన్మకొండ సుందరయ్య భవనంలో మంగళవారం ఆశా యూనియన్ నాయకులతో కలిసి ఆశా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ బస్ జాతా పోస్టర్,కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాధవి, రాగుల రమేష్ మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశాలకు 18వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం, పని భద్రత హామీలను అమలు చేయాలని కోరుతూ సిఐటియు ఆద్వర్యంలో ఈ నెల 15 నుండి రాష్ట్ర వ్యాప్త బస్సు జాతా ప్రారంభమైందని తెలిపారు. హనుమకొండ జిల్లా కేంద్రానికి బస్సు జాత ఈనెల 29 ఆదివారం వస్తుందని, ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగే సభలో ఆశా వర్కర్లంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సంక్షేమ పథకాలన్నీ కూడా ఆశా వర్కర్లకు వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె పద్మ, సిహెచ్ రాజేశ్వరి, పుతిలి, సంధ్య, రమ, పద్మ, ఈసంపెల్లి శోభ, జ్యోతి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి జిల్లా నూతన కాలండర్ ఆవిష్కరన

*ఆలేరు డిసెంబర్ 29 ప్రభాతవార్త*

ఐ ఎన్ టి యు సి యాదాద్రి భువనగిరి జిల్లా నూతన క్యాలెండర్ ను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట ్లాడుతూ కార్మికుల హక్కుల కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అధిక ారంలోకిరావడంలో ఎన్ఐటియుసి పాత్ర చాలా ముఖ్యమైందని అన్నారు కార్మికుల సమస్యల పరిష్కారంలో పార్టీ ఎప్పుడూ ముందంజలో ఉంట ుందని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి మాట్లాడుతూ సభ్యత్వం వరం లాంటిది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేరు అనిల్,పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, జిల్లా సెక్రటరీ జనరల్ చెక్కుల శ్రీనివాస్, ఎగ్గిడి యాదగిరి, ఇప్ప ప్రభాకర్, చంద్రం, లింగం, ఎండీ మాజీద్, గుర్రం నాగరాజు, కోరుటూరి సిద్దులు, సంగి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు.

*...ఆలేరు డిసెంబర్ 29 ప్రభాతవార్త*

జనగామ జిల్లాలో ఫ్రై స్టెన్ హై స్కూల్ లో జరుగుతున్న 50వ జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ బార్ల పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు జగిత్యాల రంగారెడ్డి జిల్లా జట్లను ఓడించి ప్రీ క్వాటర్ ఫైనల్ కు చేరుకుందని జట్టు కోచ్ పూల చంద్రకుమార్, మేనేజర్ యాట సందీప్ తెలిపారు. కబడ్డీలో ప్రీ కోటర్ ఫైనల్ చేరుకోవడం పట్ల కోచ్ మేనేజర్లను క్రీడాకారులను జిల్లా కబడి అసోసియేషన్ అధ్యక్షుడు గొంగిడి మహేందర్రెడ్డి, ఉపాధ్యక్షుడు బుర్ర మహేందర్ యాదవ్, కోశాధికారి గంధ మల్ల కుమార్, సహాయ కార్యదర్శులు సిద్ధం విజయకుమార్, జిత్తు నరేష్, అర్చన, సురేందర్ ,సీనియర్ కబడ్డీ క్రీడాకారులు ప్రతాప్ లు అభినందించారు

# జనవరి 6 న జరిగే దళిత బంధు లబ్ధిదారుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

రాష్ట్ర దళిత బంధు సాధన ఐక్య పోరాట సమితి అధ్యక్షులు కోగిల మహేష్, రాష్ట్ర కోఆర్డినేటర్ మడికొండ రమేష్

**ములుగు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** రెండో విడత దళిత బంధు నిధుల సాధన ధ్యేయంగా ఏర్పడ్డ తెలంగాణ దళిత బంధు సాధన ఐక్య పోరాట సమితి మొదటి వార్షికోత్సవం సందర్భంగా జనవరి ఆరవ తారీకు సోమవారం రోజున ములుగు జిల్లా కేంద్రంలోని డివిఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేస్తున్న రెండో విడత దళిత బంధు లబ్ధిదారుల ఆత్మగౌరవ సభకు ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి రెండో విడత దళిత బంధు లబ్ధిదారులు అలాగే దళిత సంఘాలు అందరూ తప్పకుండా హాజరై విజయవంతం చేసి రెండో విడత దళిత బంధు లబ్ధిదారులకు మద్దతు తెలపాలని కోకిల మహేష్ మరియు మడికొండ రమేష్ కోరారు...గత సంవత్సర కాలంగా రెండో విడత దళిత బంధు లబ్ధిదారుల కోసం నిరంత రాయంగా శాంతియుత మార్గంలో ప్రభుత్వానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి దళిత బంధు లబ్ధిదారుల తరఫున వారి ఆకలిని ఆకాంక్షను తెలపడంలో అత్యంత క్రియాశీలక పాత్రను తెలంగాణ దళిత బంధు సాధన ఐక్య పోరాట సమితి రాష్ట్ర కమిటీ పోషించిందని ఈ సంవత్సర కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎన్నో అవంతరాలు ఎదురైన దళితుల అభ్యున్నతి కోసం ఏర్పడిన ఈ సంస్థ అంతిమంగా రెండో విడత దళిత బంధు నిధుల సాధన కోసం నిరంత




రాయం కృషి చేస్తుందని వారు తెలిపారు... అందులో భాగంగా జనవరి ఆరవ తారీఖున డివిఆర్ గార్డెన్లో జరిగే రెండో విడత దళిత బంధు లబ్ధిదారుల ఆత్మగౌరవ సభను నిర్వ హిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలను అన్ని ప్రజాసంఘాలను దళిత సంఘాలను సమాజ శ్రేయస్సు కోరుకునే ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తామని వారందరి మద్దతుతోనే రెండో విడత దళిత బంధు నిధులు ఏవైతే రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లా కలెక్టర్ల ఎకౌంట్లో ఉన్నాయో వాటన్నింటిని తక్షణమే విడుదల చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై శాంతియుత మార్గంలో ఒత్తిడి తెస్తామని వారు తెలిపారు.. దయచేసి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు ములుగు స్థానిక మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క గారు దళితుల పట్ల కక్షపూరిత వైఖరి కాకుండా వారి జీవితాలను బాగుపు చేసే విధంగా వారి జీవితంలో నిరుదక్కుకునే విధంగా రెండో విడత దళిత బందులు ఏవైతే వారికి కేటా యించారో వారిని తక్షణం విడుదల చేసి దళితులకు న్యాయం చేయా లని వారు కోరారు.. ఖచ్చితంగా ఆరవ తారీకు వరకు స్పష్టమైన ప్రకటన రాకపోతే స్థానిక సంస్థల ఎన్నికల ఎజెండాగా ముందుకు సాగుతామని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారు దర్శనాల సంజీవ, ములుగు మండల ఇన్చార్జి ఎనగందుల మొగిలి ఏటూరు నాగారం డివిజన్ ఇంచార్జ్ కాళ్ళ రామకృష్ణ ఏటూరునాగారం మండల అధ్యక్షులు మాదరి రాంబాబు మంగపేట మండల అధ్యక్షులు కర్రి శీను కన్నయ్య గూడెం మండల అధ్యక్షులు వెంకటస్వామి వెంకటాపురం మండల నాయకులు మొగిలి గంగారం మండల అధ్యక్షులు చెన్నూరి వెంకన్న గోవిందరావుపేట మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు వాజేడు వెంకటాపురం మండల అధ్యక్షులు లాగల రవి కర్నే ఓంకార్ తాడ్వాయి మండల ఇన్చార్జ్ రాజు మల్లంపల్లి మండల ఇన్చార్జ్ మంద కొమ్మాలు కొత్తగూడ మండల ఇన్చార్జ్ రాంబాబు కర్రి శీను మరియు వివిధ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మట్టిలో మాణిక్యానికి దక్కిన "డాక్టరేట్ "

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,



ఆదివాసీలలో అభివృద్ధి కొరకు చేసిన సామాజిక సేవకు గాను కొమరం ప్రభాకర్ కి దక్కిన ఫలితమే " గౌరవ డాక్టరేట్ ". మంగపేట మండలం లోని మారుమూల గ్రామం తిమ్మాపురంలో కొమురం సమ్మక్క భద్రయ్య దంపతులకు పెద్ద కుమారుడిగా కడు పేద కుటుంబంలో జన్మించిన మట్టిలో మాణిక్యం కొమురం ప్రభాకర్. చిన్ననాటి నుండి విద్య క్రీడలలో ముందు వరుసలో నిలుస్తూ సామాజిక సేవలో పాలుపంచుకునే వాడు. వరంగల్ కాకతీయ యూనివర్సిటీ లో ఓ ళీ మతమేటిక్స్, తీ ్ర పూర్తి చేసుకొని మతమేటిక్స్ లో శ్ ది చేయాలనుకున్నారు. చదువుతో పాటు ఆదివాసీ హక్కుల కొరకు " ఆదివాసీ హక్కుల పోరాట సమితి " తుడుందెబ్బ " దాని అనుబంధ ఆదివాసీ విద్యార్థి సంఘంలో పనిచేస్తూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 9 ఁదీతి ప్రాంతాలలో విద్యార్థి సమస్యల పట్ల చేసిన పోరాటం ఆదివాసీల సమస్యలపై మరింత పట్టు పెంచింది. వరంగల్ జిల్లా తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్న క్రమంలో ఆదివాసీలను భారత రాజ్యాంగ హక్కులు చట్టాల పై చైతన్య పరుస్తూ, పోరాటం చేసారన్నారు. 2017 సం " లో శినీతి చట్టం జిల్లా కోఆర్డినేటర్ గా ఁదీతి ఉద్యోగం సంపాదించి గిరిజన ప్రాంతాలలో గ్రామ సభల ద్వారా ఖనిజ సంపద పై హక్కులు భూముల నిర్వాషితం కాకుండా, సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షణ కొరకు గ్రామ సభల ద్వారా ఆదివాసీ ప్రజలను చైతన్య పరుస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను ప్రజల దరి చేరే విధముగా కృషి చేసినందుకుగాను 2021 సం " లో " కొమురం భీమ్ జాతీయ అవార్డు " 2023 సం "లో డా " తీతి అంబేద్కర్ జాతీయ అవార్డు " వరించింది. 2023 ఆగస్టు నెలలో రాష్ట్ర గవర్నర్ ములుగు సందర్శనలో భాగంగా జిల్లా కలెక్టర్ సేవా దృక్పధం కలిగిన కొమరం ప్రభాకర్ కు గవర్నర్ తో కలిసి భోజనం చేస్తూ ఆదివాసి సమస్యల పరిష్కారం కోసం మాట్లాడడం జరిగింది. 28/12/2024 రోజున ఏషియా వేదిక కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ, స్పూర్తి అకాడమీ వారు సంయుక్తంగా హైదరాబాద్ శిగిది క్రాస్ రోడ్ లోని కళాభారతిలో ఆదివాసి ముద్దుబిడ్డ, మట్టిలో మాణిక్యమైన కొమురం ప్రభాకర్ కు గౌరవ డాక్టరేట్ " ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు.

# ములుగు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులుగా తోటకూరి శ్రీకాంత్ గౌడ్ నియామకం

*ములుగు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా నుండి హైదరాబాద్ లో జరుగుతున్న గౌడ సంఘం రాష్ట్ర సమావేశానికి తరలివెళ్లిన గౌడ సంఘం నాయకులు. ఆదివారం రోజున హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో గౌడ భవన్ లో నిర్వహించిన సమావేశంలో ములుగు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులుగా తోటకూరి శ్రీకాంత్ గౌడ్ ను ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, చేతులమీదుగా శ్రీకాంత్ కు నియామక పత్రాన్ని అందజేశారు. నాపై ఎంతో నమ్మకంగా జిల్లా అధ్యక్షు నిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర నాయకులకు, ములుగు జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు శ్రీకాంత్ తెలిపారు. జిల్లాలోని గౌడ సంఘం జాతి కోసం, గౌడల అభివృద్ధి కోసం వారి సమస్యలపై నిరంతరం ఉద్యమిచ్చి పరిష్కరించే దిశగా పనిచేస్తానని అన్నారు. ములుగు ఏజెన్సీ ప్రాంతంలో సొసైటీల పునరుద్ధరణ కోసం ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గౌడ లను ఎస్టీలుగా గుర్తించాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టడుతున్న గౌడ జాతి అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. త్వరలోనే ములుగు జిల్లా కేంద్రంలో మరియు మల్లంపల్లి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణకు ఏర్పాటు చేస్తానని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో గౌడ కమ్యూనిటీ భవనం కోసం కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో ములుగు జిల్లా అధ్యక్షునిగా అవకాశం




కల్పించిన తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ గౌడ్, జాయింట్ సెక్రెటరీ గోపిగాని వసంత కుమార్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ గడ్డమీది కళ్యాణ్ గౌడ్, ములుగు గౌడ సంఘం జేఏసీ అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, తెలంగాణ గౌడ సంఘం మహిళా అధ్యక్షురాలు గడ్డమీద అనురాధ గౌడ్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్, బాలరాజ్ గౌడ్, తెలంగాణ ఆదర్శ కిరణము ఎడిటర్ ఫౌండర్ తాటి సుదర్శన్ గౌడ్, రాష్ట్ర ఎంసీ మెంబర్ తీగల లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేష్ గౌడ్, హన్మకొండ జిల్లా జాయింట్ సెక్రెటరీ బత్తిని వెంకటేశం గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏజెన్సీ కల్లు గీత కార్మికుల సమస్య ల పైన ముఖ్యమంత్రి గారు స్పందించాలి

ఏజెన్సీ లో రద్దు చేసిన సొసైటీ లను తక్షణమే పునరుద్దరణ చేయాలి.

నిర్లక్ష్యం చేస్తే మొకు ముస్తాధులతో ఉద్యమిస్తాం

కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్

**ములుగు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** ఏజెన్సీ లో గత 24 సంవత్సరాలనుండి రద్దు చేసిన గీత సొసైటి లను తక్షణమే పునరుద్దరణ చేసి అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రతి పక్షం లో ఉన్నప్పుడు ఇప్పుడు ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నిండు అసెంబ్లీ లో గత ప్రభుత్వాన్ని ఏజెన్సీ లో కల్లు గీత కార్మికుల పరిస్థితులువారికీ న్యాయంగా దక్కాల్సిన రాజ్యాంగం లోనిఆర్టికల్ 342 ప్రకారం జీవో నంబర్ 5 2014 మరియు జీవో నంబర్ 2 2015 ప్రకారం ఏజెన్సీ సర్టిఫికెట్ స్ తక్షణమే జారీ చేయాలనీ మాట్లాడటం జరిగిందని రవి గౌడ్ అన్నారు.. ఇప్పుడు ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి గారే ఉన్నారు కాబట్టి మాట తప్పకుండ ఏజెన్సీ లో కల్లు గీత సొసైటీ లను వెంటనే పునరుద్దరణ చేసి గుర్తింపు కార్డులు జారిచేయాలనీ డిమాండ్ చేశారు. ఏజెన్సీ లో గీత కార్మికులు కేవలం ఒట్లకే పరిమితమా వారి సంక్షేమం అవసరం లేదా అని అన్నారు.. వారికీ కూడ కాటమయ్య రక్షణ కిట్స్ ఇవ్వాలని.. ప్రమాదం జరిగితే ఎక్స్ గ్రేషియాలు 50 సంవత్సరాలకే వృత్తి పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.. పాలనా ప్రారంభం అయి సంవత్సరం అయినా కూడ కల్లు గీత కార్మికుల సమస్య లు అలాగే ఏజెన్సీ లో కల్లు గీత కార్మికుల గురించి మాట్లాడక పోవడం సమంజసం కాదని రవిగౌడ్ అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి గతం లో నిండు అసెంబ్లీ లో మాట ప్రకారం సొసైటీ లను పునరుద్దరణ చేసి గీత కార్మికుల కు ్జ సర్టిఫికెట్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే అన్ని జిల్లాల ఏజెన్సీ గీత కార్మికుల తో కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రవిగౌడ్ అన్నారు.



## ఘనంగా అభిలాష్ నాయక్ జన్మదిన వేడుకలు

*డిండి, డిసెంబర్ 29, ప్రభాతవార్త*



డిండి మండల కేంద్రంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కుమారుడు నేనావత్ అభిలాష్ నాయక్ జన్మదిన వేడుకలను మండల యువజన విభాగం అధ్యక్షులు గడ్డమీది సాయి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ప్రైమరీ హెల్త్ సెంటర్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోల వెంకటేష్, బాదమోని శ్రీనివాస్ గౌడ్ వావిళ్ళ సాలయ్య, పొలం లక్ష్మణ్, మందుల పోషాలు, ఖాదర్, ఉమ్మర్, కలీం, ఖయ్యూమ్, రఘుమారెడ్డి, బాలయ్య, సాయిబాబు, కిట్టు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీ హక్కుల సాధన కోసం ఉద్యమించాలి



మైనార్టీల సమస్యలపై జిల్లాస్థాయి అవగాహన సదస్సు

ఆవాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అబ్బాస్

**గోవిందరావుపేట ప్రభాతవార్త** ముస్లిం మైనార్టీ లు అన్ని రంగాలలో వివక్షతకు గురవుతూ పేదరికంలో మగ్గుతున్న మైనార్టీ వర్గాల హక్కుల సాధనకోసం ఉద్యమించాలని అవాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బాస్ పిలుపునిచ్చారు. ఆదివారం పసర పిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో ముస్లిం మైనార్టీల సమస్యలు హక్కులపై అవగాహన సదస్సు ఎండి గఫార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు కు ముఖ్య అతిథిగా ఆవాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అబ్బాస్ హాజరై మాట్లా డుతూ, దేశంలో ముస్లింల మీద రోజు రోజుకు దాడులు పెరుగు తున్నాయని ఆరోపించారు. మసీదుల్లో



శివలింగాలు ఉన్నాయని అనడం హాస్యాస్పదమని అన్నారు. మత విశ్వాసాలను పరిగణలోకి తీసుకొని 1991 చట్టం ప్రకారం పురాతన కట్టడాలను ముట్టుకోవడానికి వీలులేదని చెబుతున్న మతోన్మాద శక్తులు దానిని బేఖాతర్ చేస్తూ చట్టాన్ని ధిక్కరిస్తున్నారని విమర్శించారు. ముస్లింలు ఆర్థికంగా సామాజికంగా వెనకబడి ఉన్నారని తెలిపారు ముస్లింల అభివృద్ధికి సచార్ కమిటీ చేసిన సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు .మైనారిటీలు ఆర్థికంగా అభివృద్ధి కావడం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కార్పొరేషన్ ద్వారా అందించి సహకరించాలని కోరారు. మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ లో తమ పిల్లలు చదివించుకోవాలని మనకున్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ముస్లిం మైనారిటీలు ఐక్యంగా సంఘటితంగా ఉండడం ద్వారానే హక్కులు సాధించబడతాయని అందుకోసం ప్రతి ఒక్కరు మైనారిటీ సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు . అనంతరం ఆవాజ్ సంఘం ములుగు జిల్లా కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో అవాజ్ సంఘం జిల్లా నాయకులు ఎస్డి యాసీన్ ఘోరి (అంజద్), ఎండి గఫార్ ఖాన్, ఎండి సిరాజుద్దీన్, ఎస్కే జానీ, మహమ్మద్ అఫ్రోజ్, ఎండి అబ్దుల్ రహీం, ఎండి గఫూర్, ఎండి దావూద్, హాజీ, అక్బర్ పాషా, ఎండి సాజిద్ ఖాన్, ఎస్కే నసీం, సద్దాం హుస్సేన్ ,ఎండి ఇబ్రహీం ఖాన్, ఎండి సలీం, ఎండి ఫెరోజ్, ఎండి అజ్వర్ల పాషా, ఎస్ డి సల్మాన్, ఎండి ఇలియాస్, ఎస్ డి పజల్ ఎస్ డి హుస్సేన్, ఎండి రియాజ్, ఎండి షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో...కొడిశలరోడ్డా?

..ప్రయణం ప్రమాదకరంగ మారింది

..,కొడిశల నుంచిరోడ్డు పై మొరంపోసి వదిలేసెను

..లింగాలసమీపంలో కారు అదుపుతప్పు అడవిలోకి వెల్లె

తీవ్రంగ గాయపడిన ఇద్దరు ప్రయణికులు

రోడ్డు బాగా లేకనే వరుసగ ప్రమాదాలు



**తాడ్వాయి ప్రభాతవార్త (డిశంబర్29)** వామ్మో,,,,కొడిశలరోడ్డా? రోడ్డుపై రాళ్లుపోసి వదిలేసెను. కొడిశలనుంచి లింగాలదాక ఇదే పరిస్థితి ఉంది. కాలినడకన వస్తె కాళ్లకు రాళ్లు కుచ్చుకుంటున్నాయి. వాహనంలో వస్తె అదుపు తప్పి బోల్తా పడుతున్నాయని గిరిజనులు ఆరోపిస్తున్నారు. నెల రోజులలో రెండుదపాలుగా ట్రాక్టర్లు బోల్తపడ్డాయి. రెండురోజుల కిందటకారు అడవిలో చెట్టుకు



డికొన్నది ఇందులొప్రయణిస్తున్న ఇద్దరికి తీవ్రగాయలు అయ్యాయి. అంబులెన్స్ లొములుగుకు తరలించారు.ఈవిధంగ వరుసగ ప్రమాద సంఘటనలు జరుగడంతొ ప్రయణికులు భయ పడుతున్నారు.తార్ రోడ్డుమంజూరై సంవత్సరం దాటుతుంది. పనులుదక్కించు కున్న కాంట్రాక్టర్ రోడ్డుపనులు చేయకండా వదిలివేసెను. మొరంరాళ్లతో ప్రయణికులు ఆవస్థలు పడుతున్నామని గిరిజనులు అంటున్నారు. నెలలో రెండుట్రాక్టర్లు బోల్తాపడి ఇద్దరుడ్రైవర్లు మెతిచెందారు. కుటుంబపోషకుడు మృతితో ఆకుటుంబాలు వీధినపడ్డాయి రోడ్డుయనులపై ఆర్ అండ్ బి శాఖఅధికారులు మాత్రం పట్టించు కోవడం లేదు. కనీసంచీమకుట్టినట్లు కూడలేదంటున్నారు. అదికారులు కాంట్రాక్టర్ కుమ్మక్కైనట్లుగ ఉందంటున్నారు.బందాల, బొల్లెపెల్లి పోచాపురం గ్రామాలగిరిజనులు, లింగాలవయాగ చుటుపక్కల గ్రామాల ప్రయణికులు వరంగల్ ఈరోడ్డునుంచె వెల్తారు. దూరంతగ్గును. ఈరోడ్డుఎల్లప్పుడు ప్రయణికులతొ రద్దీగఉంటుంది. తార్ రోడ్డుపనులకు గాను కేంద్రప్రభుత్వం రూ,,13,,50కోట్లరూపాయలను మంజూరిచేసింది. కాని అధికారులు నిర్లక్షంమూలంగ గిరిజనులు రోడ్డుసౌకర్యానికి నోచు కోవడం లేదని ఆరోపిస్తున్నారు. లింగాలఏరియా మారుమూల ప్రాంతం అయినందున పైఅధికారుల దృష్టిలొపడటంలేదు. ఇదేఅలుసుగ చేసుకుని సంబందిత శాఖఅధికారులు పట్టించు కోవడం లేదంటున్నారు. ..రోడ్డు వచ్చిందనేది కళగానే మిగిలే,తాబ్దాకాలంగా రోడ్డులేక అవస్థలు పడుతున్న లింగాల గిరిజనులకు కళగానే మిగిలిందని ఆవేదనవ్యాక్తం చేస్తున్నారు. పస్రానుంచి కొడిశల దాకరోడ్డుపూర్తయింది. కొడిశలఅవతల పోచాపురం క్రాస్ రోడ్డునుంచి రోడ్డు పోస్తున్నారు. అనిగిరిజనులం సంబరపడ్డాము, కానిరోడ్డు చేయకుండా మొరంపోసి వదిలివేయడం ఎంతవివక్షతకు చూపుతున్నారో తెలుస్తుందంటున్నారు. మాఆశలు అడవి ఆశలుగానె మిగిలాయని పలుగ్రామాల గిరిజనులు అంటున్నారు. ఈరోడ్డువలన మావాళ్లు ముగ్గురు వ్యక్తులు మృతిచెందినారని అంటున్నారు. ఇప్పటికైన రోడ్డును బాగుచేస్తె ఈప్రమాదాలు జరుగవని అంటున్నారు.

# జాతరోస్తె చూద్దాం.... అప్పట దాకవదిలేద్దాం

మూడు ఏరియల్లో గుంతలుపడిన రోడ్లు

..జాతర కొచ్చె వాహన దారులకు అవస్తలు

..పట్టింపు లేనట్లుగ ఆర్ అండ్ బి,,శాఖ,,

పిఆర్ అదికారులు.నిధులు మంజూరైన నిర్లక్షం వీడని అధికారులు

**ప్రభాతవార్తతాడ్వాయి(డిశంబర్ 28)** జాతరొస్తె చూద్దాం,,అప్పటిదాక వదిలేద్దాం అనేవిధంగ మేడారం లోమూడు ఏరియాలో రోడ్లుగుంతలు పడ ప్రమాదకరంగా ఉన్నాయని భక్తులుఆరోపిస్తున్నారు. ఖమ్మం, కొత్తగూడెం, ఇల్లెందు పట్టనాలనుంచి లింగాల, కొడిశల గ్రామాలమీదుగ వాహనాలలో పస్రాచేరుకున్నారు. అక్కడకావలసిన సామాగ్రినితీసుకొని నార్లాపురం మీదుగ మేడారం వచ్చారు. మరికొందరు బీరెల్లి రంగాపురం ద్వార తాడ్వాయి మీదుగ మేడారం సందర్శించారు. ఇంగ్లీష్ మీడియం సమీపంలొ, నార్లాపురం ఊరిచివరలొ వెంగ్లాపురం ఊరిచివరలో రోడ్లు గుంతలుపడి ప్రమాదకరంగ ఉన్నాయి తిరుగుప్రయణంలొ ఇబ్బందులు పడ్డారు.ప్రతీరోజు మేడారంవచ్చె భక్తులకు రోడ్లకష్టాలు అధికారులకు చీమకుట్టినట్లుకూడ లేకుండాపోయిందనె ఆరోపనలు వస్తున్నాయి. మినిజాతరకు ముందుగానె చిన్నచిన్న పనులకు ప్రభుత్వం కలెక్టర్ గ్రాంటునుంచి నిధులను మంజూరిచేశారని తెల్సింది. అయినప్పటికి ఆర్ అండ్ బి శాఖ, పీఆర్ అధికారులు నిర్లక్షం తోఉన్నారనే



విమర్సలు వస్తున్నాయి. మినిజాతరకు నెలముందుగా నిధులను మంజూరి చేశారు. పనులునాణ్యతగా చేస్తారని మంత్రి కలెక్టర్ లుముందస్తుగ ఆలోచన చేశారు. అధికారుల్లో చలనం లేకుండాపోయింది .అయినప్పటికి జనవరి మాత్రమే మిగిలింది. మంత్రి ఎంతచెప్పినా, కలెక్టర్ ఏవిధంగ హెచ్చరించిన జాతర పనులు ఏవిధంగా ఉంటాయె అందరికి తెల్సినవిషయమె, జాతర పనులంటేనె జడివానపడిన చందంగా ఉంటాయి.తాడ్వాయిమీదుగ వాహనాలలో వస్తున్నారు. జంపన్నవాగులొ స్నానాలుచేసి అక్కడినుంచి గద్దెలకుచేరుకుని, దేవతలకు మొక్కులు సమర్పించి నార్లాపురం మిదుగ పస్రాకుచేరుకుని అక్కడినుంచి వెల్లుతున్నారు. చిన్నపనులే కదాఎప్పుడైన చెయ్యవచ్చును, మైనర్ పనులేకథా ఇలాచేసి అలా వదిలి వేయ వచ్చును. మినిజాతర సమీపిస్తుండటంతొ పొరుగురాష్టాలకు చెందినప్రముఖులు, భక్తులు వాహనాలలొ మేడారం సందర్సిస్తున్నారు చెట్లకిందనొ, విడిదిగృహలలో విడిదిచేసి మరుసటిరోజు తిరుగు ప్రయణంచేస్తున్నారు. ఈక్రమంలొ భక్తుల రద్దీబాగా పెరిగింది.రోడ్లుబాగాలేకుండా గుంతలుగ ఉండటంతొ వాహనదారులు పొరుగురాష్ట్రాల వాల్లు అధికారులతీరుపై మండి పడుతున్నారు. పనులుచేపట్టేందుకు నిధులువచ్చిన తర్వాతకూడ రోడ్లపనులు చేయక పోవడం ఏమాత్రంబాగాలేదని భక్తులను ఇబ్బందిపెట్టడమె అవుతుందని అంటున్నారు.




# కాంట్రాక్టు టీచర్ల సమ్మెకు మద్దతు తెలిపిన ములుగు జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

కాకులమర్రి లక్ష్మీనరసింహారావు




**ఏటూరునాగారం రూరల్ డిసెంబర్ 29(ప్రభాతవార్త).**తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి వరంగల్ కరీంనగర్ జిల్లాల గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర పాఠశాల కాంట్రాక్టర్ టీచర్ల సమ్మె కు మద్దతుగా ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నరసింహరావు మద్దతుగా సంఘీభావం తెలుపుచూ దీక్ష శిబిరంలో కూర్చోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్,ఏటూరునాగారం మండల కమిటీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, మండల పిఏసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, ఏటూర్ నాగారం పట్టణ అధ్యక్షుడు ఎండి ఖాజా పాషా, మాజీ శివాలయం చైర్మన్ తాడూరు రఘు, మాజీ ఎంపీటీసీ కావిరి సంతోష్, వావిలాల పోశాలు తదితరులు పాల్గొన్నార

# బందాల అడవుల్లో ఆది మానవుల చిత్రాలు

రాతియుగంతర్వాత నాగరికత వైపు ..

కామారం పరీశోదకబృందం సందర్సించి పరశీలించె



**తాడ్వాయిప్రభాతవార్త(డిశంబర్ 29)** మండలంలోని బందాల గుట్టల్లో ఆదిమానవుల ఆనవాలు ఉన్నాయని పరీశోదకబృందం తెలిపారు. వారంరోజులుగ అడవుల్లో పర్యటించగ ఓగుట్టపై పలురకాల చిత్రాలు కనిపించినట్లు ఆబృందంసభ్యులు సూచించారు. ఇంకాచాలరకాల చిత్రాలను గుర్చించినట్లు తెలిపారు. ఈగుట్టలపై ఆదిమావులు ఒకవిదమైన రాతి చెక్కడంతొ ఊగుట్టలపై రాసిఉంటారని బావిస్తున్నారు. కాకతీయ యునివర్సిటి పరీశోదకబందం, ఓ ,యు పరిశోదక సభ్యులు కలసివెల్లి గుట్టరాళ్లపై ఆదిమానవు నివాసయోగ్యాలను గుర్తించి వెలుగులోకి తెచ్చారు. ఆదిమానవుడు ఏకాలంనుంచి ఎప్పటివరకు అడవిప్రయణం సాగిందో ఈపరిశోదక బృందం పరిశోదనలొ వెలుగులోకివస్తుంది బందాలగుట్టలపై గలచిత్రాలను చూస్తె ఆశ్చర్యపోయెవిధంగా ఉన్నాయి. ఇటువంటి చిత్ర,విచిత్రాల బోమ్మలు ఇదేమండలంలోని కౌశెట్టివాయి సమీపంలోని చౌలేడుకు వెల్లేదారిలో గుట్టపైకూడ ఉన్నాయి. ఇదేగ్రామానికి చేందిన జి సి సి లో లైజన్ వర్కర్ గపనిచేస్తున్ నర్సయ్యచూశాడు. బంకతీసెందుకు అడవికివెల్లగ గుట్టపైబొమ్మలు తల,తల మెరుస్తున్నాయి. గ్రామంలో చెప్పగ వాళ్లుకూడవెల్లి చూశారు. మూడుకాలాలకు సంబందించిన బొమ్మలు వెలస్తున్నాయి. శాలినిమిశ్రా కలెక్టర్ గావరంగల్ జిల్లాకు పనిచేసిన సమయంలో దామెరవాయికి వచ్చారు కాటాపురం క్రాస్ రోడ్డులొ ఉండగ తిరుగుప్రయణంలో పలుకరించగ ఈచిత్రాలవిషయాన్ని చెప్పారు. వెంటనెవెల్లిచూశారు. పురావస్తుశాఖ అదికారులకు సమాచారంతెలిపారు. తాడ్వాయి అడవుల్లొ ఈచిత్ర,విచిత్రమైనవి ఆదిమానవుల నివాసయెగ్యాలను గణేష్ పరిశోదక బృందం ప్రతినిధి ఆద్వర్యంలొ పర్యటిస్తున్నారు.



# అమెరిక వెళ్ళినా..
# పుట్టిన తండా అభివృద్ధికి పాటుపడ్తా

## రత్తిరాంతండాలో జికెఎల్ పౌండేషన్ ప్రారంభం

## విద్యా,వైద్యంపై ప్రత్యేక ఫోకస్ : గుగులోతు జగన్

నెల్లికుదురు,డిసెంబర్ 29, ప్రభాతవార్త

మండలంలోని రత్తిరాంతండకు చెందిన యువకుడు గుగులోతు జగన్‌నాయక్ ఉన్నత చదువులు చదువుకుని కొన్ని సంవత్సరాల క్రితం ఆమేరికాకు వెళ్ళి స్థిరపడ్డారు.జగన్ తల్లితండ్రులు మాత్రం రత్తిరాంతండాలోనే ఉండేవారు,కానీ తల్లితండ్రులు ఇరువురు రత్తిరాం తండాలోనే కొన్ని సంవత్సరాల క్రితం మృతిచెందారు.జన్మనిచ్చిన తల్లితండ్రులు మృతిచెందినా,జన్మించిన నా రత్తిరాంతండాను మరిచిపోను,తండా వాసుల్లో నాతల్లితండ్రులను చూసుకోవాలన్నా సంకల్పంతో తండా వాసులకు విద్యను అందించి తనకంటే ఉన్నతులుగా తండా యువకులను తీర్చిదిద్దాలి,తండాలోని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో తండాకు ఏదైనా చేయాలనే ధృడసంకల్పంలో నుండి వచ్చినా ఆలోచనే ఈ 'జికెఎల్ ఫౌండేషన్( గుగులోతు కౌసల్యలక్ష్మన్‌నాయక్)ను ఏర్పాటు అని ఫౌండేషన్ నిర్వాహకులు గుగులోతు జగన్‌నాయక్ తెలిపారు.

**జికెఎల్ పౌండేషన్ సేవలు ప్రారంభం :** రత్తిరాంతండాలో జికెఎల్ పౌండేషన్‌ను ఆదివారం సహాయ అతిధులుగా డా.జె గంగాధర్(రిహాబిటేషన్ ఆఫీసర్ డైరెక్టరేట్ జనరల్ ఎంప్లాయిమెంట్,మినిస్ట్రి ఆఫ్ లేబర్ ఎంప్లాయిమెంట్,గవర్నమెంట్ ఆఫ్ ఇండియా),ఎల్ క్రిష్ణమూర్తి ఎంజిఎన్ఆర్ఈజిఎస్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ, వెంకట్రావ్,ముఖ్య అతిధి డా.వందిరి అంజయ్య(ఎక్సిక్యుటివ్ డైరెక్టర్,చైల్డ్‌లైన్ ఇండియా ఫౌండేషన్,గవర్నమెంట్ ఆఫ్ ఇండియా,స్ధానిక ఎఎస్ఐ యాకయ్య,విశిష్ట అతిధిగా జిల్లా వైద్యాధికారి డా.మురళీధర్‌రావులు హాజరై జ్యోతి ప్రజ్వాలన చేసి ఫౌండేషన్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వలువురు మాట్లాడుతూ...జన్మించిన గ్రామానికి,గ్రామప్రజలకు సేవచేయాలనే సంకల్పం గొప్పదని,సేవా మార్గాన్ని ఎంచుకున్న జగన్‌ను అభినందించారు.అనంతరం జికెఎల్ పౌండేషన్ ఆధ్వర్యంలో తండా వాసులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం కార్యాలయంను ప్రారంభించి,డాక్టర్ల పరిశీలనంతరం రోగులకు ఉచిత మందులను అందచేశారు.

**తండా ప్రజల అభివృద్ధికై పాటుపడుతా : జికెఎల్ పౌండేషన్ నిర్వాహకులు జగన్**

నేడు ప్రారంభించుకున్న జికెఎల్ పౌండేషన్ ద్వార రత్తిరాంతండా అభివృద్ధి,విద్య,వైద్యంతోపాటు పలు ప్రత్యేక కార్యక్రమాలను ఎల్లవేళల చేపడుతామని,వీటితోపాటు ప్రతి సంవత్సరం తన జికెఎల్ పౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి మొదటి ఐదు ర్యాంకులు సాధించిన విద్యార్ధులకు ప్రోత్సాహక మెరిట్ స్కాలర్‌షిప్‌లను అందచేస్తాం. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు పిఏసిఎస్ వైస్ చైర్మెన్ గుగులోతు టాన్‌సింగ్,గుగులోతు జాదు నాయక్,శ్యాం సుందర్, కళ్యాణ్, రఘు,సోమన్న,రాజేష్,బాస్కర్ డిఓ,గుగులోతు వీరన్న,గుగులోతు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





# కారు బైక్ ఢీ వ్యక్తికి తీవ్ర గాయాలు

భీమదేవరపల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త:

రాంనగర్ గ్రామ ప్రధాన రహదారి పై ద్విచక్ర వాహనం ను కారు ఢీకొట్టింది. ఆదివారం రోజున



ముదుకునూరు ఎస్ఐ సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం జనగాం జిల్లా చెల్పూర్ గ్రామానికి చెందిన కందల మధు తన వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రాంనగర్ గ్రామాన ప్రధాన అర్ధదారిపై కారు ఢీకొట్టడంతో విరిగి తలకు తీవ్ర గాయాలు కావడంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి 108 ద్వారా ప్రధమ చికిత్స చేసి తరలించడం జరిగిందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు

# స్కూల్ మేట్స్ కలయిక

భీమదేవరపల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో 25 సంవత్సరాల తర్వాత



స్కూల్ మేట్స్ కలుసుకున్నారు. శనివారం రోజున ఎస్ కే డి ఆర్ పాఠశాల1998=99 విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు తో పాటు ఆనాడు విద్యను బోధించిన ఉపాధ్యాయులు కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుని ఆనందంగా ఆహ్లాదంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరభద్రయ్య కోటి రాజయ్య సంపత్ సారయ్య తదితరులు పాల్గొన్నారు

# లక్ష డప్పులు, వెయ్యి గొంతుల నర్సంపేట నియోజకవర్గ నూతన కమిటి ఎన్నిక

నర్సంపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త

లక్ష డప్పులు, వెయ్యిగొంతుల నర్సంపేట నియోజకవర్గ నూతన కమిటిని వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బరిగెల బాబు, జూపాక శివ ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ జిల్లా అధికార ప్రతినిధులు బొమ్మెర రవి, మెట్‌పల్లి కొమురయ్య సమక్షంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ళ సునీల్ అధ్యక్షతన నర్సంపేట నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్‌పీ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు దళిత రత్న కల్లెపల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ పాల్గొని మాట్లాడుతూ మన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం ఫిబ్రవరి మూడో తేదిన జరిగేటువంటి లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ప్రతి మాదిగ బిడ్డ డప్పు సంకనేసుకొని హైదరాబాద్‌కు తరలి రావాలని పిలుపునిచ్చారు. 30 ఏళ్లుగా మాదిగ జాతిని ఐక్యం చేసి అనేక పోరాటాలు చేసిన మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ కళాకారులంతా కూడా అంతిమ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 30 ఏళ్లగా మాదిగ జాతిని ఐక్యం చేసి అనేక పోరాటాలు చేసిన మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ కళాకారులంతా కూడా అంతిమ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు

**నూతన కమిటి....**

నర్సంపేట నియోజకవర్గ నూతన అధ్యక్షులుగా అబ్బదాసి యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా బరిగెల రవీందర్, కోఆర్డినేటర్‌గా మాంకాల సాంబరాజు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జిగా గోవిందు రాజేందర్, అధికార ప్రతినిధిగా గాదెపాక బాబు, ముఖ్య సలహాదారులుగా కన్నం వెంకన్న, కల్లెపల్లి ప్రణయ్‌మాదిగ, తడుగుల విజయ్, కట్ల రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా మేకల రాజు, నల్లబెల్లి మేఘం మాదాసి బాబు, దార శంకర్, మంద సందీప్, యాకాంబ్రం, బిక్షపతి, ఇనుగాల రఘువరన్, సహాయ కార్యదర్శులుగా శ్రీశైలం, మునిగే యాకుబ్, పరికి లక్ష్మణ్, పులిగిల్ల నరేష్, చిన్నపెల్లి లక్ష్మణ్, దిలీప్, ల్యాదల్ల హరీష్, తాళ్ళ యాకయ్య, కమిటీ సభ్యులుగా అలువాల మహేందర్, మాదాసి కుమార్, విజయ్, జీడీ ప్రకాష్, సారంగం, నవీన్, గ్యార సందీప్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ పార్టీ రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులుగా కట్ల రాజశేఖర్, కొమురన్న, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# బాలాజీ టెక్నో స్కూల్లో నవోదయ జిల్లా స్థాయి టాలెంట్ సెర్చ్ పరిక్ష

నర్సంపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త

విద్యార్థినీ విద్యార్థుల్లో మనోవికాసం కలగడానికి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉండేందుకై ఈ పరీక్ష నిర్వహించామని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నోస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి నవోదయ టాలెంట్ సర్చ్ ప్రోగ్రాంలో భాగంగా పరీక్ష నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో వివిధ పాఠశాలల నుండి తల్లిదండ్రుల సహాయంతో, ఉపాధ్యాయుల సహాయంతో 239 మంది విద్యార్థులు ఈ పోటీ పరీక్షలకు హాజరయ్యారు. అనంతరం పరీక్షలు రాసిన విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. భోజన విరామం పూర్తి కాగానే ఫలితాలను వెల్లడించారు. వారిలో అత్యంత ప్రతిభ కనబరిచిన బానోతు సాత్విక్ అనే విద్యార్థికి మొదటి బహుమతిగా 3వేల రూపాయల నగదుతో పాటు మెమెంటోను అందజేశారు. అదేవిధంగా ఎం.అభిరాంరెడ్డి, భరత్‌చంద్ర విద్యార్థులకు రెండవ బహుమతిగా 2వేల రూపాయల నగదు, మెమొంటోను, సుంకరబోయిన అక్షిత అనే విద్యార్థికి మూడో బహుమతిగా వెయ్యి రూపాయల నగదు, మెమొంటోను అందజేశారు. ఇవే కాకుండా ప్రతిభ కనబర్చిన మరో పది మంది విద్యార్థులకు మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అనేక మంది తల్లిదండ్రులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# అధికారులు అప్రమత్తమై ప్రజలకు రక్షణకల్పించాలి

## -నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నల్లబెల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

పులులు సంచరిస్తున్న నేపథ్యంలో అధికారులు తక్షణ చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలను రక్షించాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని నల్లబెల్లి, నర్సంపేటరూరల్, ఖానాపురం మండలంలో వివిధ గ్రామాలలో పులులు సంచరిస్తున్న ప్రదేశాలలో గ్రామస్తులతో అధికారులతో మాజీ ఎమ్మెల్యే పెద్ది మాట్లాడారు. నర్సంపేట నియోజకవర్గంలోని గత మూడు రోజులుగా ఖానాపూర్ నర్సంపేట రూరల్ మండలం, నల్లబెల్లి మండలంలో వివిధ గ్రామాలలో కన్నారావుపేట, రుద్రగూడెం కొండాయిల్‌పల్లి, నర్సంపేట రూరల్ మండలంలోని రాజుపేట, జంగాలపల్లి తండా ఇప్పలతండా గ్రామాలలో, ఖానాపూర్ మండలంలో దబ్బీర్‌పేట, కీర్యతండా గ్రామాలలో పులి సంచారిస్తున్నట్టుగా ఫారెస్ట్ అధికారులు పులులు అడుగులను గుర్తించి నిర్ధారించారు. పుల్లులు సంచారంతో నియోజకవర్గంలోని గ్రామాలలోని ప్రజలు భయాందోళనకు గురి అవుతుందన్నారు. వ్యవసాయ పనులు చేసుకోవడానికి బయటకు వెళ్ళలేక రైతులు, రైతు కూలీల ప్రాణభయంతో ఆందోళన చెందుతున్నారన్నారు. పులి అడుగులను గుర్తించిన గ్రామస్తులు తమ యొక్క పశువులకు వారి యొక్క ప్రాణాకు ముప్పు ఉన్నట్లుగా బయపడుతున్నారు. స్థానిక నాయకులతో కలిసి నేడు పులు సంచరిస్తున్న గ్రామాలలో రుద్రగూడెం పెద్దతండ, పులిగేనా బోడులో తిరుగుతూ గ్రామ ప్రజలకు దైర్యాన్ని కల్పించారు. అనంతరం ఎఫ్ఆర్వో, ఫారెస్ట్ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. గూగుల్ మ్యాప్, డ్రోన్ కెమెరాల ద్వారా పులుల సంచారాన్ని గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ వైస్ ఎంపిపి, మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# ఆజాది యూత్ ఫెడరేషన్ మండల అధ్యక్షులుగా శ్రీరామోజు సతీష్ చారి

ప్రభాతవార్త ఎల్కతుర్తి

మండలం బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థపాక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. మధుసూదానరాజ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ జినుకాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో హన్మకొండ డివిజన్ అధ్యక్షులు నార్లగిరి మహేందర్ బిసి ఆజాది ఫెడరేషన్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులుగా జీలుగుల గ్రామానికి చెందిన శ్రీ రామోజు సతీష్ చారి ని, ఉపాధ్యక్షులు గా దండేపల్లి గ్రామానికి చెందిన దేవులపల్లి కృష్ణం రాజు, ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన జనగాని ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి గా ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన కందుకూరి మహేష్ చారి, కార్యనిర్వాహక కార్యదర్శి గా గొడిశాల అర్జున్ గౌడ్, కోశాధికారి గా జగన్నాథపూర్ గ్రామానికి చెందిన బండి కుమారస్వామి, ప్రచార కార్యదర్శి గా గోపాలపూర్ గ్రామానికి చెందిన కాసారాజు రంజిత్ ను నియమించారు. మండల అధ్యక్షులు శ్రీరామోజు సతీష్ చారి మాట్లాడుతూ నన్ను నియమించిన బీసీ ఆజాద్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కాని సంజయ్ కుమార్. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి మధుసూదన రాజు వరంగల్ జిల్లా ఇన్చార్జ్ జినుకల లక్ష్మణరావు హనుమకొండ డివిజన్ అధ్యక్షులు నార్లగిరి మహేందర్ మండల కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీల హక్కుల కొరకు నిరంతరంగా ఏ పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాతనే ఎన్నికలకు సన్నద్ధం కావాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు బీసీ హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.



# ప్రభుత్వ ఉద్యోగికి విరమణ అనివార్యం

**ఘనంగా టీవీ అశోక్ కుమార్ ఉద్యోగ విరమణ కార్యక్రమం**

**పాల్గొన్న జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్, ప్రముఖులు**

ప్రభాత వార్త వరంగల్ కలెక్టరేట్

ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనివార్యమైనదని పలువురు ప్రముఖులు అన్నారు. ఆదివారం వరంగల్ నగరంలోని పూర్ణోదయ హై స్కూల్( పాత మహబూబియా హై స్కూల్) లో జాతీయ ద్రోణాచార్య అవార్డు గ్రహీత, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత టీవీ అశోక్ కుమార్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు సురేందర్, నాగరాజు, సత్యనారాయణ, శ్యాం సుందర్, రాజ్ కుమార్ తదితరులు హాజరై మాట్లాడారు. టీవీ అశోక్ కుమార్ ఒక ఉపాధ్యాయుడు గానే కాకుండా సమాజ సేవకుడిగా పర్యావరణ పరిరక్షకుడిగా కళాకారుడిగా నృత్య కళాకారుడిగా నటుడిగా కవిగా రచయితగా సమాజానికి సుపరిచితం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే పేద మధ్యతరగతి విద్యార్థులకు దాతల సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారన్నారు. ఒక ఆదర్శనీయమైనటువంటి ఉపాధ్యాయుడిగా అందరి మన్ననలు పొందాడని



అభినందించారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఖమ్మం కొత్తగూడెం గోదావరిఖని తోపాటు వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి వచ్చిన ఎంతోమంది అశోక్ కుమార్ స్నేహితులు బంధువులు ఆప్తులు శ్రేయోభిలాషులు పూర్వ విద్యార్థుల తో పాటు వరంగల్ జిల్లా పద్మశాలి అధ్యక్షులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్ ఉద్యోగ విరమణ పొందుతున్న టీవీ అశోక్ కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యాఖ్యాతగా పల్లె నాగేశ్వరరావు, టీవీ అనిరుద్ విశ్వ ,టీవీ శ్రీ మేధా, మధుర గాయకులు టీ.శ్రీధర్ ఆచారి, మధులత పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదు పరిశీలించిన హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ చాణక్య

ప్ర్యభాత వార్త వరంగల్ కలెక్టరేట్

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ చీఫ్ ఇంజినీర్ చాణక్య అన్నారు. ఆదివారం జిడబ్ల్యూఎంసీ పరిధిలోని కాశిబుగ్గ, లక్షర సింగారం, కాజిపేట వేంకటాద్రినగర్, బాబు క్యాంప్ తదితర ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఆన్లైన్ లో నమోదు తీరును ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన సర్వే నమోదులో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తప్పులు లేకుండా ఆప్ లో సర్వే వివరాలు నమోదు చేయాలని, సర్వే యాప్లో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే ఉన్నతాధికారులకు దృష్టి కి తీసుకువచ్చి పరిష్కరించు కోవాలన్నారు. సర్వే పారదర్శకంగా కొనసాగాలని, ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి లబ్ది చేకూర్చాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిడబ్ల్యూఎంసీ అదనపు కమిషనర్ జోనా, ఉప కమిషనర్లు రవీందర్, కృష్ణా రెడ్డి, రెవిన్యూ అధికారులు శ్రీనివాస్, శహజాది బేగం, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు



# బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీరామోజు సతీష్ చారి..

**ఉపాధ్యక్షులుగా జనగాని ప్రవీణ్ గౌడ్.నీ స్వాగతించిన బి సి నాయకులు..**

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల బిసి నాయకులు ఇతర సంఘ నాయకులు మాట్లాడుతూ .బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థపాక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. మధుసూదానరాజ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ జినుకాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో హన్మకొండ డివిజన్ అధ్యక్షులు నార్లగిరి మహేందర్ బిసి ఆజాది ఫెడరేషన్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గా జీలుగుల గ్రామానికి చెందిన శ్రీ రామోజు సతీష్ చారి ని, ఉపాధ్యక్షులు గా ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన జనగాని ప్రవీణ్ గౌడ్, దండేపల్లి గ్రామానికి చెందిన దేవులపల్లి కృష్ణం రాజు,ప్రధాన కార్యదర్శి గా ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన కందుకూరి మహేష్ చారి, కార్యనిర్వాహక కార్యదర్శి గా గొడిశాల అర్జున్ గౌడ్, కోశాధికారి గా జగన్నాథపూర్ గ్రామానికి చెందిన బండి కుమారస్వామి, ప్రచార కార్యదర్శి గా గోపాలపూర్ గ్రామానికి చెందిన కాసారాజు రంజిత్ ను నియమించినట్లు వారు తెలిపారు మా ఎన్నికపట్ల బిసి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ బిసి కులవ్యవస్థ కోసం పాటు పడితామని అన్నారు..






# ఎల్కతుర్తిలో ఫుడ్ ఇన్స్పెక్టర్ల పర్యవేక్షణ కరువు

**యజమానులపై కస్టమర్ల మండిపాటు..**

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో ఉన్న స్థానిక హోటల్ ధాబా) గత ఐదేళ్ల నుంచి నిర్వాకులు నడిపిస్తున్న క్రమంలో రాను రాను హోటల్ వ్యవస్థ



దిగజారుతున్న క్రమంలో ఆదివారం రోజున కొంతమంది యువతులు టిఫిన్ చేస్తామని అనుకున్న క్రమంలో సాంబార్లో ఈగ ఉన్న విషయాన్ని తెలుసుకున్న కస్టమర్లకు చుక్కలు చూపించారు సాంబార్లో ఈగలు కనిపించగా ్నకగుతిన్న కస్టమర్లు వెంటనే యజమానుల ను నిల తీయగా వెంటనే సాంబార్ ను తొలగించి పారవోశారు ఇలాంటి సంఘటనలు పలుమార్లు జరిగాయని హోటల్ లపై సంబంధిత అధికారులు గానీ గ్రామపంచాయతీ అధికారులు గాని ఫుడ్ ఇన్స్పెక్టర్లు గానీ సానిటేషన్ ఇన్స్పెక్టర్లు గానీ పర్యవేక్షణ కరువైందని కస్టమర్లు తెలుపుతున్నారు అదే క్రమంలో వరంగల్ కరీంనగర్ సిద్దిపేట ప్రధాన రహదారిలో ఉన్నప్పటికి సంబంధిత అధికారులు పర్యవేక్షణ కరువైందని ఇలాంటివి పునరావృత్తం కాకుండా చూడాలని హ్యూమన్ రైట్స్ అధికారులు తెలుపుతున్నారు. ఇదే క్రమంలో మళ్ళీ పునరావృతం అయితే సంబంధిత హోటల్ యజమానులపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు అన్నారు.

# సైనిక్ వెల్ఫేర్ వార్షికోత్సవం

**దేశ ప్రజలు ప్రశాంతతకు సైనికులే:**

**రిటైర్డ్ డి.ఎస్.పి భూమయ్య.**

**ముఖ్యఅతిథిగా డాక్టర్ కల్నల్ బిక్షపతి.**

భీమదేవరపల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో సైనిక్ వెల్ఫేర్ సొసైటీ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజున సొసైటీ వెల్ఫేర్ ఆరో వార్షికోత్సవ గండు శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కల్నల్ బిక్షపతి ,డేరింగ్ రిటైర్డడిఎస్పి భూమయ్య , జోయ్, హాజరై సొసైటీ వెల్ఫేర్ క్యాలెండర్ ఆవిష్కరించి భారత సైన్యంలో వీర మరణం పొందిన సైనికుల కుటుంబాలను సన్మానించి అనంతరం ఈ సందర్భంగా భూమయ్య మాట్లాడుతూ భారత దేశంలోని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ప్రశాంతంగా ఉండేందుకు సైనికులు అని అన్నారు. భారత దేశ సైనిక శక్తి సామర్థ్యాలపై చూసి శత్రు దేశాలు కూడా ధైర్యం చూపలేకపోతున్నారని తెలిపారు. సైనికుల కుటుంబాలకు ఒకరికొకరు సహకారం కోసం సొసైటీ ఏర్పరచుకోవడం ఆదర్శం అని అన్నారు. సొసైటీ వెల్ఫేర్ భవన నిర్మాణానికి స్థలం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సైన్యంలో వీర మరణం పొందిన సైనికుల కుటుంబాలకు సొసైటీ అండగా ఉండడం దేశానికి ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ జనరల్ బాడీ సభ్యులు, సొసైటీ సభ్యులు, 150 సైనిక కుటుంబాలు పాల్గొన్నారు



## రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

__బచ్చన్నపేట, డిసెంబరు 29 ప్రభాతవార్త :__

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగకుండా ఉంటే చర్యలు తప్పవని బచ్చన్నపేట ఎస్ఐ ఎస్కె.హమీద్ హెచ్చరించారు. ఈసందర్భంగా రౌడీషీటర్లకు ఎస్ఐ హమీద్ ఆదివారం తన కార్యాలయంవద్ద కౌన్సెలింగ్ నిర్వహిoచారు.



రౌడీషీటర్లు అల్లర్లు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. చెడునడత కలిగిన రౌడీషీటర్లపై పోలీసు నిఘా ఉంటుం దన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రౌడీషీటర్లుగా నమోదైన ప్రతిఒక్కరూ సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రౌడీషీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నర్సి రెడ్డి పాల్గొన్నారు.

## 70లీటర్ల బెల్లంపానకం ధ్వంసం

**- గుడుంబా తయారుచేస్తే కఠినచర్యలు తప్పవు**

**- ఎస్ఐ సృజన్‌కుమార్**

__దేవరుప్పుల, డిసెంబరు 29 ప్రభాతవార్త:__

దేవరుప్పుల మండలంలో గుడుంబా స్థావురాలపై పోలీసులు ఉక్కు



పాదం మోపుతున్నారు. మండలంలోని మాల్యా తండాలో గుడుంబా తయారు చేస్తున్నారన్న పక్కా సమాచారంతో ఆదివారం ఎస్సై సృజన్‌కుమార్ తన సిబ్బందితో కలిసి వెళ్లి తనిఖీ చేయగా భూక్యభాస్కర్ ఇంటి ఆవరణలో నిల్వచేసిన 70లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి వారిని ఎక్సైజ్‌శాఖ వారికి అప్పగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యకాలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్స్ అశోక్, యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

**– అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు.. :ఎస్ఐ సృజన్‌కుమార్**

ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టరీత్య కఠినచర్యలు తప్పవని దేవరుప్పుల ఎస్సై సృజన్‌కుమార్ హెచ్చరించారు. మండలంలోని కోలుకొండ గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను




ఆదివారం పట్టుకొని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సృజన్‌కుమార్ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాను ఎవరు ప్రోత్సహించొద్దని చట్టరీత్య నేరమని అన్నారు.

## భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం

__బచ్చన్నపేట, డిసెంబరు29 ప్రభాతవార్త :__

భూభారతి చట్టం 2024తో రాష్ట్రంలో భూసమస్యలు పరిష్కారమవుతాయని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి వెబ్‌సైట్‌తో రాష్ట్రంలో 18లక్షల ఎకరాల భూములకు సంబంధించిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని అన్నారు. రైతులు 50సంవత్స రాలుగా



భూములను సాగు చేసుకు ంటున్నా అటవీఅధికారులు భూహ క్కులు కల్పించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన తెలిపారు. తాముసాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు, పాస్ పుస్తకాలు ఇచ్చి తమసమస్యలను పరిష్క రించాలని కోరారు. భూభారతిచట్టం ద్వారా గిరిజన తండాలు, గ్రామాల్లో నెలకొన్న అటవీ, రెవెన్యూ భూసమస్యలు అన్నింటిని పరిష్కరిస్తామని తెలిపారు.

## అన్ని వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

__బచ్చన్నపేట, డిసెంబరు 29 ప్రభాతవార్త :__



అన్నివర్గాల అభివృద్ధి లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్‌పార్టీ పాలన సాగిస్తోందని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విధ్యానాథ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంక్షేమంకోసం సీఎం రేవంత్‌రెడ్డి కట్టుబడి పనిచేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఆడబిడ్డలు తల్లిదండ్రులకు భారంకాకూడదనే సదుద్దేశంతో పెళ్లి కానుకగా లక్షరూపాయలను అందజేసి వారికి ఆర్థికంగా తోడ్పాటును అందిస్తు న్నారని తెలిపారు. అలాగే మహిళలకు వడ్డీలేని రుణాలు ఆర్థికఅభివృద్ధి సాధించేందుకు జీవనోపాది ద్వారా రుణాలు అందజేస్తుందని తెలిపారు. రైతురుణమాఫీ చేసి రైతు ప్రభుత్వంగా కాంగ్రెస్‌పార్టీ అవతరించిందన్నారు.

## యువత వ్యసనాలకు బానిసలై జీవితాలను కోల్పోవద్దు: ఎస్ఐ రఘుపతి

__ఖానాపురం, డిసెంబర్ 29, ప్రభాతవార్త__

యువత వ్యసనాల భారిన పడి తమ అమూల్యమైన జీవితాన్ని కోల్పోయి ప్రమాదాలకు గురికావద్దని ఖానాపురం ఎస్ఐ రఘుపతి అన్నారు. మండలంలోని జాగృతి పోలీస్ కళాబృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా ఆదేశాల మేరకు మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో సాయంత్రం కళాజాత నిర్వహించి ప్రజలను అవగాహన పరిచారు. యువకులు, గంజాయి, డ్రగ్స్, గుట్కా, మత్తుపదార్థాల వాడవద్దని, గంజాయి అమ్మినా సేవించినా 8712584473 మొబైల్ నెంబర్‌కు సమాచారం అందించాలని చెప్తు, చదువు, రోడ్డు ప్రమాదాలు, బ్యాలవివాహాలు, డాయల్ 100, సీసీటీవీ, కెమెరాలు, ముసలి తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని అలాగే మూడనమ్మకాలపై మ్యాజిక్‌షో తదితర సామాజిక అంశాలపై పాట ద్వారా వివరిస్తూ, సైబర్ క్రైమ్, నాటిక ద్వారా ప్రదర్శన చేస్తూ 1930 సైబర్ హెల్ప్‌లైన్ నెంబర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పీఎస్ఐ రాజేష్, కానిస్టేబుల్స్, ఆఫీసర్, కళాబృందం ఇంచార్జి డబ్ల్యూఏఎస్ఐ నాగమణి, సభ్యులు, హెచ్‌సీఎస్ విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పీసీ పూల్‌సింగ్, హెచ్‌జీఎస్ శ్రీనివాస్, నారాయణ, విక్రమ్‌రాజ్, చిరంజీవి, గ్రామ ప్రజలు 400మంది పాల్గొన్నారు.

## కమ్యూనిస్టులే నిజమైన దేశభక్తులు

**- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదిసాయన్న**

__రఘునాథపల్లి, డిసెంబరు 29 ప్రభాతవార్త :__

దేశంలో కమ్యూనిస్టులే నిజమైన దేశభక్తులని సిపిఐ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి అదిసాయన్న అన్నారు. సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, పార్టీ మండలకార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో జెండా పండుగ నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా సహాయకార్యదర్శి ఆదిసాయన్న మాట్లాడుతూ సమసమాజ నిర్మాణమే సిపిఐ పార్టీ లక్ష్యం అన్నారు. భారతదేశంలో అంతరాలు లేని సమాజం కోసం కమ్యూనిస్టులు పోరాటం కొనసాగిస్తున్నారన్నారు. సిపిఐపార్టీ ఆవిర్భావం నుండి పేద ప్రజల భూమి కోసం భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, సాయుధ రైతాంగ పోరాటాన్ని నిర్వహించి వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత సిపిఐ పార్టీకే దక్కిందన్నారు. అంతేకాకుండా భారతదేశానికి స్వాతంత్రమే ధ్యేయంగా స్వాతంత్ర పోరాటంలో పాల్గొని దేశ స్వాతంత్ర కోసం పనిచేసిన ఏకైక పార్టీ సిపిఐపార్టీ అని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐపార్టీ నాయకులు నాగరాజు, బిర్రునాగేష్, నరసయ్య, యాదయ్య, శంకర్, తోటకూరి ఐలయ్య, గిరి, మహేష్ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## కొనసాగుతున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల నిరవధిక సమ్మె

__జనగామ టౌన్, డిసెంబరు 29 ప్రభాతవార్త :__

విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్‌లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు



రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఆదివారం 20వ రోజు నిరవధిక సమ్మెను జనగామ కలెక్టరేట్ పక్కన కొనసాగించారు. ఈసందర్భంగా సమ్మెకు రజక రిజర్వేషన్‌పోరాట సమితి రాష్ట్రనాయకులు చాపర్తి కుమార్ గాడ్గే ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలియచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్‌లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రెగ్యులరైజ్ చేయాలని, పేస్కేల్ ఇవ్వాలని డిమాండ్‌చేశారు. అనంతరం సమగ్ర శిక్ష ఉద్యోగులు దీక్షా శిబిరంలోనే సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి నాయకులతోపాటు ఎస్ఐ రాణి, అన్నపూర్ణ, రాధికతోపాటు జిల్లా సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేసే కాంట్రాక్టు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన మైనార్టీ స్కూల్ విద్యార్థిని

__నర్సంపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త__



సీఎం కప్ రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు నర్సంపేటలోని మైనార్టీ స్కూల్ ఏడవ తరగతి చదువుతున్న కొత్తకొండ అంజలి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీపాల ఒక ప్రకటణలో తెలిపారు. ఈ నెల 20న హన్మకొండలో నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ పోటీల్లో ఐదు రౌండ్లలో నాలుగు రౌండ్లు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. ఈ నెల 30, 31 వ తేదిలలో హైదరాబాద్‌లోని లాల్‌బహుదూర్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని ఉపాధ్యాయ బృందం, ప్రిన్సిపాల్ అభినందించారు.

## శ్రీరామ రైతు అసోసియేషన్ కమిటీ ఎన్నిక

__చెన్నారావుపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త__

మండల కేంద్రం చెన్నారావుపేటలో శ్రీరామ రైతు అసోసియేషన్ నూతన కమిటిని రైతు సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా పర్శ కుమారస్వామి ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా మండల మల్లయ్య, ఉపాధ్యక్షులుగా అడుప సత్తయ్య, కోశాధికారిగా దొంతి సతీష్‌గౌడ్‌లు ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా చిరుతం రాజు, ఉప్పుల రాజు, చాపర్తి రాజు, వడ్లకొండ కుమారస్వామిలు ఉన్నారు.





# పదో వార్డులో సీసీ రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించిన కౌన్సిలర్

**నర్సంపేట, డిసెంబర్ 29, (ప్రభాతవార్త)**

నర్సంపేట పట్టణంలోని పదో వార్డులో సీసీ రోడ్డు అభివృద్ధి పనులను నాగిశెట్టి పద్మప్రసాద్ సీసీ రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఆదివారం మున్సిపల్ నిధుల నుండి ఎండి అఫ్జల్ ఇంటి నుండి వెంకటేశ్వరావు ఇంటి వరకు, తుమ్మలపల్లి సురేందర్ ఇంటి నుండి మాదారపు ఈశ్వరయ్య ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పదో వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ మాట్లాడుతూ గతంలో మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి పదో వార్డు అభివృద్ధి కోసమై టీడీఎఫ్ఐడీసీ నిధుల నుండి 1కోటి80లక్షల రూపాయలు మంజూరు చేయించారన్నారు. వరంగల్ రోడ్డు పోచమ్మ పెంటప్, వివేకనందకాలనీ, ఏరియా ఫారెస్టు ఆఫీసు వెనుక శివనగర్ ఏరియాలో సీసీ రోడ్డు డ్రైనేజీ అభివృద్ధి పనులు టెండర్ అగ్రిమెంట్ అయినందున మున్సిపల్ అధికారులు త్వరగా పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తండా రమేష్, మాదారపు ఈశ్వరయ్య, మామిడాల బిక్షపతి, పుట్ట సాంబమూర్తి, పుట్ట రవికుమార్, బండి సుధాకర్, శ్రీధర్‌కిరాణం, కొడకండ్ల నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, శేర్ల శ్రీనివాస్, వ్రం కృష్ణ, మణికంఠ, వేణు సాంబమూర్తి, హోటల్ వీరన్న, ఎల్‌ఐసి మోహన్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఐక్యతను చాటుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

**చెన్నారావుపేట, డిసెంబర్ 29, (ప్రభాతవార్త)**

గ్రామ స్థాయి నుండి కార్యకర్తలు, నాయకులంతా ఐక్యతను చాటుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని బిజెపి నియోజకవర్గ జిల్లా నాయకుడు కంబంపాటి పుల్లారావు(ప్రతాప్) అన్నారు. మండలంలోని బాపునగర్ గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు, నాయకులు కార్యకర్తలు బాదావత్ రాజు, బాదావత్ జల్లి, బానోతు లక్ష్మి, భూక్యా రాజి, భూక్య ఇందిరమ్మ, భూక్యా మంగలి, బాదావత్ వీరమ్మ, గుగులోతు కైకి, దారావత్ భీమ్‌దేవ్ తదితరులు ఆదివారం బిజెపి కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె, పట్టణం అనే తేడాలు లేకుండా ప్రజలంతా బిజెపి వైపే మొగ్గు చూపుతున్నారన్నారు. ఇందుకు కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోడి చేస్తున్న అభివృద్ధి సంక్షేమం ఎంతో ముఖ్యమన్నారు. గతంతో పోల్చుకుంటే బిజెపికి ఓటు బ్యాంకు ఘణనీయంగా పెరిగిందన్నారు. ఇదే ఉత్సాహంతో నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు. రానున్న స్థానిక సంస్థల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల మాజీ కన్వీనర్ దామెరుప్పుల శేఖర్, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బానోతు వీరమ్మ, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీరామ్ పాల్గొన్నారు.



# ప్రతి ఇంట జ్యోతుల వెలుగులో పడిపూజ

**నర్సంపేట, డిసెంబర్ 29, (ప్రభాతవార్త)**

పట్టణంలోని 15వ వార్డు స్థిర నివాసి మంచోజు కళ్యాణ రాముడు వసంత దంపతుల స్వగృహంలో శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప పంచలోహ విగ్రహానికి గురుస్వాములు నాగరాజు పూజ నిర్వహణ యందు ముఖ్య అతిథులుగా నర్సంపేట ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా పాల్గొని అద్భుతమైన పుష్పాలతో అలంకరణ ప్రియుడిగా అయ్యప్పస్వామిని అలంకరించగా మాలదార స్వాములు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శరణుఘోష కీర్తనలతో పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా భారతదేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భావిస్తూ ప్రతి ఇంట ధర్మాన్ని కాపాడుతూ శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప పడిపూజలు ఘనంగా జరగాలని మానవుడిపై పుట్టి మహిషిని వదించావు లోకాన్ని కాపాడిన ధర్మశాస్త్ర అనే పాటతో స్వాములందరినీ ఉత్తేజపరిచారు. ఇట్టి కార్యక్రమంలో మకరంద్, శ్రీహర్షిని, సైఫా సురేష్, గందె సంజీవరావు, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు, మల్యాల రాజు, బంజారపల్లి చెంచారావు, ఆలయ గురుస్వాములు అర్చకులు, భజన మండలి పాల్గొన్నారు.



# వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఇవ్వాలి

**చెన్నారావుపేట, డిసెంబర్ 29, (ప్రభాతవార్త)**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా భూమి లేని నిరుపేద వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం రూపాయలు రూ.12వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు మొగులోజు శారద అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రోజువారి వ్యవసాయ కూలీల సంక్షేమాన్ని విస్మరించాయన్నారు. వారికి ఉపాధి దొరకడమే కష్టంగా మారిందన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలన్నారు. ఇందుకోసం గ్రామ సభల ద్వారా అర్హులైన వారిని ఎంపిక చేయాలన్నారు. అలాగే ఉపాధి కూలీ రేట్లు పెంచి పేదలను ఆదుకోవాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు, కార్మిక అసంఘటిత రంగాల సంక్షేమానికి కట్టుబడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏనుగుతల నరేష్, చంద్రకళ, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.




# నాచినపల్లి హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**దుగ్గొండి, డిసెంబర్ 29, (ప్రభాతవార్త)**

ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్లక్రింద కలుసుకున్న వేళ. మండలంలోని నాచినపల్లి హైస్కూల్‌లో 1985-86 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన 60మంది విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించుకున్నారు. 39 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ముందుగా ఒకరినొకరు పలకరింపులతో ఆలింగనం చేసుకున్నారు. చదువులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. చదువులు నేర్చుకున్న తరగతి గదులను ఒక్కసారి తిరిగి గతంలో జరిగిన వాటిని నెమరు వేసుకున్నారు. ఒక్కొక్కరు వివిధ స్థాయిలో స్థిరపడ్డారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల తిరుపతి, ఒరుగంటి తిరుపతి, పొన్నం మొగిలి, అమ్మ కుమారస్వామి, గుడిపెల్లి ధర్మారెడ్డి, లింగమూర్తి, పుప్పాల శ్రీనివాస్, నర్ర రంగారెడ్డి, బండి బాబు, అంచూరి నాగయ్య, ఆరె సుదర్శన్‌రెడ్డి, మల్లయ్య, గురుమూర్తి, బొమ్మినేని నర్సింహారెడ్డి, నాగిరెడ్డి, వాంకుడోతు బాలరాజ్, అన్న అచ్చులు, పుచ్చకాయల వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# జంగాలపల్లి తండాలో పులి అడుగులు

## -ప్రజలను అప్రమత్తం చేసిన పోలీసులు

**నర్సంపేట, డిసెంబర్ 29, (ప్రభాతవార్త)**

రెండు రోజుల నుంచి నల్లబెల్లి మండలంలో పులి సంచరిస్తున్నట్లు తెలడంతో అధికారులు ఆ మండల ప్రజలను అప్రమత్తం చేస్తున్న క్రమంలో



తాజాగా నర్సంపేట మండలం రాజుపేట శివారు జంగాలపల్లితండా సమీపంలోని పంట పొలాల్లో పులి సంచరించిన అనవాళ్లు ఆదివారం ఉదయం కనిపించాయి. స్థానిక పోలీసులు, ఫారెస్టు అధికారులు పులి అడుగులను పరిశీలించి ధృవీకరించారు. పులి సంచరిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ పనులకు పోయే రైతులు కూలీలు నాలుగు గంటల లోపే పొలాల నుంచి ఇండ్లకు చేరుకోవాలని ఆదేశించారు. ఒంటరిగా ఎవరు పొలాలకు అడవి ప్రాంతాలకు పశువుల కాపలాకు వెళ్లకూడదని తెలిపారు. ఒకవేళ అవసరమైతే గుంపులు, గుంపులుగా ఉండాలని తెలిపారు. స్థానిక సిఐ రమణమూర్తి, ఎస్ఐలు రవికుమార్, అరుణ్‌లు ఫారెస్టు అధికారులతో కలిసి పలు ప్రాంతాలను తిరిగి ప్రజలను అప్రమత్తం చేశారు.

# రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఉప్పరపల్లి విద్యార్థి

**చెన్నారావుపేట, డిసెంబర్ 29, (ప్రభాతవార్త)**

మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని పప్పు స్పందన ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు. ఇటీవలే వరంగల్‌లోని ఒసిటి చింతల్‌గ్రౌండ్‌లో జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలు జరిగాయన్నారు. ఇందులో పాల్గొన్న పాఠశాల విద్యార్థిని స్పందన అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఈ పోటీలు ఈ నెల 30, 31, జనవరి 1, 2వ తేదీల్లో జరుగుతాయన్నారు. రాష్ట్ర స్థాయిలో సైతం విద్యార్థిని ప్రతిభ చాటాలని తాము ఆకాంక్షిస్తున్నామన్నారు. కాగా విద్యార్థినితో పాటు వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్నను హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు సునిత, శశిధర్, సంతోష్‌కుమార్, బాలాజీరావు, దయాకుమార్, మాధవి తదితరులు అభినందించారు.



# గడ్డిమందు తాగి మహిళ మృతి

**ఖానాపురం, డిసెంబర్ 29, (ప్రభాతవార్త)**

అప్పుల బాధతో గడ్డిమందు తాగి మహిళ మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన పెంతల అనూష(26) ఇటీవల ఇంటి నిర్మాణం కోసం తీసుకొచ్చిన అప్పులు ఎక్కువై మనస్థాపానికి గురై ఈ నెల 4వ తేదిన గడ్డిమందు తాగగా గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ పరీక్షించి మెరుగైన వైద్యం కోసం ఎంజిఎంకు తీసుకెళ్లాలని తెలుపడంతో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతిచెందిందని ఎస్ఐ తెలిపారు. మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు.

# కమ్యూనిస్టులు మరణించినా ప్రజా హృదయాల్లో జీవించి ఉంటారు

**- ఘనంగా బరిగెల సాయిలు 6వ వర్ధంతి**

**- పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**





*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 29 - (ప్రభాతవార్త):* నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అజరామరమైన పోరాటాలు సాగించి అమరులైన కమ్యూనిస్టులు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం రామవరంలో బరిగెల సాయిలు 6వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రామవరం ౼లోని బరిగెల సాయిలు స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పెత్తందారుల కబంధహస్తాల్లో నలుగుతూ పెట్టుబడిదారుల కుహన కుట్రలకు బలవుతున్న నిర్భాగ్యుల వెంట ఎప్పుడు ఎర్రజెండా ఉంటుందని, కార్మిక శ్రామిక హక్కుల సాధన కోసం నిరంతరం పని చేస్తూ 100 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీ చాలామంది యోధుల్ని కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు. అందులో బరిగల సాయిలు ఒకరని ఆవేదన వ్యక్తం చేశారు, నాకు అత్యంత అభిమాన పాత్రుడైన మిత్రుడు సాయిలు, నేను అనేక ఉద్యమంలో పాల్గొన్నామని కార్మిక రంగంలో సాయిలు చేసిన కృషి అజరామరమైంది అని కొనియాడారు, వారి వారసులుగా ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త పోరాటానికి సిద్ధమవులని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ... బరిగేల సాయిలు సేవలు భారత కమ్యూనిస్టు పార్టీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మరవలేమని, అనతి కాలంలోనే మంచి నాయకులను కమ్యూనిస్టు పార్టీ కోల్పోవడం దురదృష్టకరమని, సీపీఐ తీరని లోటుగా భావిస్తూ, అమరుల ఆశయ సాధన కోసం మరింత కృషి చేయాలని వారు కోరారు. ఈ యువజన నాయకుడు బరిగల భూపేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రామవరం సిపిఐ నాయకులు కంచర్ల జమా లయ్య, మునిగడప పద్మ, వెంకటేశ్వర్లు , భూక్యా శ్రీనివాస్, ఫహీం ఖయ్యూం, గోపి, షేక్ జలీల్, గురుమూర్తి, సురేష్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



*కొత్తగూడెం, డిసెంబర్ 29 - (ప్రభాతవార్త):* 30వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత జిల్లా అధికారులు గైర్హాజరుకాకుండా హాజరుకావాలని చెప్పారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**- మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక బృందాలకు ప్రోత్సాహం**

**- డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు**

*పాల్వంచ టౌన్, డిసెంబర్ 29 - (ప్రభాతవార్త):*



మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం స్వయం సహాయక బృందాలను ప్రోత్సహిస్తోందని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాల్వంచ మున్సిపాలిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన మహిళాశక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. సత్యసాయి స్వయం సహాయక బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళాశక్తి క్యాంటీన్‌ను కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రారంభించగా, ఆయనతో పాటు కొత్వాల పాల్గొని వారికి పలు సూచనలు చేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. మహిళల అభివృద్ధి కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్వయం సహాయక బృందాలకు క్యాంటీన్ లు ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తున్నదని కొత్వాల అన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న సింగరేణి జీఎంలు



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 29 - (ప్రభాతవార్త):* మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో ఉన్న పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం సింగరేణి జనరల్ మేనేజర్లు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సింగరేణి సేఫ్టీ కార్పొరేట్ జీఎం చింతల శ్రీనివాస్ దంపతులతో పాటు ఎస్టేట్ జీఎం రాధాకృష్ణ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం అమ్మవారి శేషవస్త్ర ప్రసాదం అందజేశారు. అదేవిధంగా పాల్వంచ శాస్త్రీరోడ్‌కు చెందిన భక్తులు వాకాటి శ్రీనివాసరావు, అనీత దంపతులు అమ్మవారి శాశ్వత అన్నదానం కోసం రూ.10,116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పూజారులు ప్రత్యేక ఆశీర్వచనాలు చేసి అమ్మవారి శేషవస్త్ర ప్రసాదం అందజేశారు.

## అయ్యప్పస్వామి దీక్ష ఎంతో పవిత్రమైనది

**- అయ్యప్పల పడిపూజలో పాల్గొన్న కొత్వాల దంపతులు**



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 29 - (ప్రభాతవార్త):* అత్యంత నియమ నిష్టలతో 41 రోజులు చేపట్టే అయ్యప్పస్వామి దీక్ష ఎంతో కఠినమైనదనీ, పవిత్రమైనదని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయం వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు మేడిద సంతోష్ గౌడ్, మిరియాల కమలాకర్, బండి లక్ష్మణ్ ఇరుముడి కార్యక్రమం సందర్భంగా కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... తెల్లవారుఝామున సూర్యోదయానికి ముందే లేచి, చన్నీటి స్నానమాచరించడంతో రోజంతా ఆహ్లాదంగా ఉంటుందన్నారు. ఒక్క పూట భోజనంతో ఆరోగ్యం బాగా ఉంటుందన్నారు. అయ్యప్పస్వామి దీక్షతో సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని కొత్వాల అన్నారు. శనివారం రాత్రి పాల్వంచ శాస్త్రి రోడ్ లోని వ్యాపారస్తులు గూడెపు లింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజలో కొత్వాలతో పాటు ఆయన సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని పూజలు చేశారు. దేవాలయ పూజారి మాధవన్ నంబూద్రి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ బరిపటి వాసుదేవరావు, ఎస్‌బీ2 ఇన్స్పెక్టర్ చెన్నూరి శ్రీనివాస్, బండెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, మేడిద సంతోష్ గౌడ్, మిరియాల కమలాకర్, బండి లక్ష్మణ్, అక్కపాక శంకర్ మని, రాజలింగం, బీఎన్ చారి, ఏబీ చారి, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, మాలోత్ కోటి నాయక్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

*పినపాక, (ప్రభాతవార్త), డిసెంబర్ 29 :* మండలంలోని ఉప్పాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వార శంకర్(50) ఆదివారం గుండెపోటుతో మృతి చెందడంతో విషయం తెలిసిన వెంటనే పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్‌పెన్షనర్స్ దైనందిని, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా.తెల్లం



*భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త) :* ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఆదివారం భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ ... పెన్షనర్ల యొక్క జీవోలు తదితర అన్ని విషయాలు కూలంకషంగా ఈ డైరీ యందు పొందుపరిచి ఉన్నాయని కావున ఈ డైరీ ని ప్రతి ఒక్క పెన్షనరు తీసుకోవలసినటువంటి అవసరం ఎంతైనా ఉందని డైరీలో అనేక విషయాలు పొందుపరచడం వల్ల ప్రతి పెన్షనర్‌కు కరదీపికగా ఉపయోగపడుతుందని, కావున తప్పనిసరిగా ప్రతి పెన్షనరు చేతిలో ఉంచుకొనుట ఎంతైనా అవసరం అన్నారు. అలాగే పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా మీ వెన్నంటి ఉంటానని తెల్ల వెంకటరావు తెలిపారు. ఈ కార్యక్రమం ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి.ప్రసాద్, కోశాధికారి డి.కృష్ణమూర్తి, సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ,డివిజన్ నాయకులు సుబ్బయ్య చౌదరి, ఎస్.రాజబాబు, మాదిరెడ్డి రామ్మోహనరావు, ఐలయ్య, ఐ.వి.సత్యనారాయణ, బి.రాజు, అక్కయ్య, పాల్గొన్నారు.

## టీఎన్‌టీయూసీ, మిత్రపక్షాలకే మా మద్దతు



*సారపాక, (ప్రభాతవార్త) :* 2023 సంవత్సరం బదిలీ నుండి ఎంప్లాయ్ గా మారిన 36 మంది కార్మికులు ఆదివారం ఏకగ్రీవంగా టీయూఎన్‌టీ, మిత్రపక్షాలకే తమ మద్దతు అని తెలియజేశారు. ఎన్నికల ముందు వారికి టీఎన్‌టీయూసీ, మిత్రపక్షాలు మాట ఇచ్చిన ప్రకారం 13 వ వేతన ఒప్పందం లో వేకెన్సీ తో సంబంధం లేకుండా రిక్రూట్మెంట్ తీసుకువచ్చి 11 వ వేతన ఒప్పంద సమయంలో టీఎన్‌టీయూసీ రాసిన క్లాస్ ప్రకారం వారి వేతనాలు ప్రొటెక్ట్ చేసి మంచి వేతనాలతో వారి అందరినీ పర్మినెంట్ చేసిన టీఎన్‌టీయూసీ, మిత్రపక్షాల అధ్యక్షులు కనక మేడల హరిప్రసాద్ వెంటే తామంతా నడుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గల్లా నాగభూషయ్య, ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి, మిత్రపక్షాల నాయకులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

-టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్29,(ప్రభాతవార్త):

సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం టిపిటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 24రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. వారి సమస్యలను పరిష్కరించకపోగా వారి స్థానంలో తాత్కాలికంగా



సర్దుబాటు చేయాలని చూస్తున్నారన్నారు. ఇలా చేయడం వల్ల సమస్య పరిష్కారం కాకపోగా పాఠశాల నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. ఎస్ఎస్‌సి, ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వం ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలపై సానుకూల నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కౌన్సిల్ మంచు శ్రీశైలం, జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, నాయకులు విష్ణువర్ధన్, రాజు, విద్యాసాగర్, యాకయ్య, గోవర్ధన్, శ్రీనివాస్, కార్తీక్, రఫీక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## మైత్రి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిభిరం ఏర్పాటు

మహబూబాబాద్,డిసెంబర్29,(ప్రభాతవార్త):



పట్టణంలోని మైత్రి మాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మున్సిపాలిటి పరిధిలోని ఈదుల పూసపల్లి గ్రామంలో ఆదివారం ఉచిత ఆరోగ్య వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలునాయక్, డాక్టర్ షైసల్‌లు 300మంది ప్రజలకు ఉచితంగా బిపి, షుగర్, అస్తమా తదితర పరీక్షలు నిర్వహించి నెలరోజులకు సరిపడా మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ బాలునాయక్ మాట్లాడుతూ మైత్రి హాస్పిటల్‌లో అధునాతన సౌకర్యాలతో కార్పోరేట్ హాస్పిటల్‌కు దీటుగా వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. మా హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ సౌకర్యం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, ఈదులపూసపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

## హెడ్మాస్టర్‌పై దాడి హేయమైన చర్య

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్29,(ప్రభాతవార్త):



రంగారెడ్డి జిల్లాలోని తుక్కుగూడ హైస్కూల్లో గెజిటెడ్ హెడ్మాస్టర్ కంబాల రాములుపై మతోన్మాదులు అయ్యప్ప భక్తుల ముసుగులో ఉద్దేశ్యపూర్వకంగా దాడి చేయడం హేయమైన చర్య అని భగత్‌సింగ్ స్టడీ సర్కిల్ అధ్యక్షుడు కల్లెం వీరారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న విద్యార్థులను లెక్కలు చేయమని అడిగే క్రమంలో సరిగా సమాదానం చెప్పనందున అయ్యమాల వేసుకున్న 9వ తరగతి విద్యార్థిని పక్కకు నిలబెట్టగా కాలితో తన్నాడని దుష్ప్రచారం చేసి ప్రణాళిక ప్రకారం విదుల్లో ఉన్న హెడ్మాస్టర్‌పై దాడి చేసి క్షమాపణ చెప్పినా వినకుండా అక్కడున్న మాల ధరించిన అయ్యప్ప భక్తులు, విద్యార్థి కాళ్లు మొక్కించడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ఇట్టి సంఘటనపై పోలీసులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోమ గోవర్ధన్, కొమిరె ఉప్పలయ్య, గొర్రె శ్రీనివాస్, సురేందర్, హెచ్.లింగ్య, గుంజె హన్మంతు, మునిత, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ వర్గీకరణ చేసి సామాజిక న్యాయం అందించాలి

బయ్యారం,డిసెంబర్29,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ వర్గీకరణ చేసి సామాజిక న్యాయం అందే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని ఆదివాసి హక్కుల తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం మండల అధ్యక్షుడు ఆలెం కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసి హక్కుల సాధనకై తుడుందెబ్బ ఏర్పడిందన్నారు. ప్రభుత్వం ఒక కమిషన్ వేసి వర్గీకరణ చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్టీల పేరుతో వలసవాదులు కొంతమంది రాజకీయ, ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారని ఆదివాసిలు ఇంకా వెనుకబడుతూనే ఉన్నారన్నారు. ఆదివాసిలకు న్యాయం జరిగే వరకు నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. వినారాణి, ఈర్స మీనా, బొల్లి మల్సూర్ పాల్గొన్నారు.

## 55వ పోలింగ్ బూత్ అధ్యక్షురాలిగా పుష్ప

కురవి,డిసెంబర్29,(ప్రభాతవార్త):



బిజెపి సంస్థాగత ఎన్నికల్లో భాగంగా మండలకేంద్రంలోని 55వ పోలింగ్ బూత్ అధ్యక్షురాలిగా బోడ పుష్పను ఏకగ్రీవంగా ఎన్నుకొని ఆదివారం బిజెపి సంస్థాగత మండల ఎన్నికల అధికారి చీకటి మహేష్‌గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను గాలికి వదిలేసిందన్నారు. రాబోయే సంస్థాగత ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొణతం పెంటయ్య, లావుడ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఇంటింటా సర్వే

కురవి,డిసెంబర్29,(ప్రభాతవార్త):



ప్రజా సమస్యల అధ్యయనంలో భాగంగా ఆదివారం మండలంలోని బలపాల గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం గ్రామ కార్యదర్శి పిట్టల వెంకన్న మాట్లాడుతూ దివ్యాంగులకు సదరన్ సర్టిఫికెట్ ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా నేటికి పెన్షన్ అందలేదన్నారు. ఆసరా పెన్షన్‌లు, రేషన్‌కార్డులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామిలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాలోత్ కిషన్, మోహన్, గోపి, వెంకన్న, దర్గయ్య, లాలయ్య, ఉపేందర్, వెంకటనారి, ఉపేందర్, రంగయ్య, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## బోనాలతో సమగ్ర శిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్29,(ప్రభాతవార్త):



సమగ్ర శిక్ష ఉద్యోగులు తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఆదివారం వినూత్న రీతిలో బోనాలు ఎత్తుకొని, వీరుని వేశంతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ముత్యాలమ్మ ఆలయంలో బోనాలు సమర్పించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మనసు మార్చి తమను రెగ్యులర్ చేసే విధంగా చూడాలని వారు వేడుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల జెఎసి జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని నిరవధిక సమ్మె చేస్తున్నామని అందులో భాగంగా ఈ రోజు బోనాలతో నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి తమ గురించి ఆలోచించి తమ సమస్యల పరిష్కారం దిశగా కృషి తమ కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరారు. 16కేజీబివి ప్రత్యేక అధికారులు, వివిధ విభాగాల ఉద్యోగులు, సింగర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభలో జిల్లా కవులకు సన్మానం

మహబూబాబాద్,డిసెంబర్29,(ప్రభాతవార్త):

ప్రపంచ 6వ తెలుగు మహాసభలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో జరుగుతుండగా అందులో మహబూబాబాద్ జిల్లాకు చెందిన పలువురు కవులు పాల్గొని కవితాగానం చేయడంతో వారిని అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ద ప్రసాద్, మాజీ రాజ్యసభ సభ్యులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌లు ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, గుర్రపు సత్యనారాయణ, డి.వెంకటరెడ్డి, అక్షర, రాము, ప్రభాకర్‌లు ఉన్నారు.



## రాష్ట్రపతి అవార్డు గ్రహీతకు సన్మానం

బయ్యారం,డిసెంబర్29,(ప్రభాతవార్త):



బయ్యారం ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించి ఇటీవల రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న పెనర ప్రభాకర్‌రెడ్డిని వారి మిత్రబృందం ఆదివారం ఘనంగా సన్మానించారు. గుర్రం వెంకటరెడ్డి, రచ్చ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈవో దేవేంద్రచారి, వెంకటరెడ్డి, ఆర్.వి ప్రసాద్, వీరన్న, వెంకన్న, వెంకటాచారి, సుదర్శనాచారి, శ్రీనివాస్, రాధకృష్ణ, గోపాల్‌రెడ్డి, నర్సిరెడ్డి, వెంకటరెడ్డి, వెంకన్న, నారాయణరెడ్డి, జంగిలి రమేష్, మౌల, కృష్ణయ్య, లక్ష్మయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

బయ్యారం,డిసెంబర్29,(ప్రభాతవార్త):



ఈ నెల 20న వార్త దినపత్రికలో వచ్చిన పాత గన్ని బస్తాలతో రైతుల ఇబ్బందులు అనేక కథనానికి స్పందన లభించింది. బయ్యారం మండలంలోని 17 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పాత బస్తాలు రావడంతో అవి చినిగిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చిరిగిన బస్తాలకు అతుకులు పెట్టగా అవి కాంట సమయంలో కొంత జారి తూకం తక్కువ వస్తుందని రైతులు ఆందోళన చెందగా వార్త దినపత్రికలో కథనాన్ని ప్రచురించడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు కొత్త బస్తాలను సరఫరా చేశారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ వార్త దినపత్రిక విలేఖరికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

## సంతోషంగా కొత్త సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

## (మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మధు)

మధిర డిసెంబర్ 29 ప్రభాతవార్త




శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలు నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని మధిర సీఐ డి.మధు ప్రజలను కోరారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఏడాది నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ప్రజలకు ప్రత్యేకించి యువతకు నిర్దేశిత సూచనలను ఇవ్వడం జరుగుతున్నదని, ప్రజలకు ఎటువంటి ఆటంకం కలగకుండా వేడుకలను నిర్వహించుకోవాలని ఆయన కోరారు. విద్యార్థులు యువ తనూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా కోరారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు, బైకులు, కార్లను ఇస్తే..వారు ఆ వాహనాలను వేగంగా, నిర్లక్ష్యంగా లేక మద్యం, మత్తులో నడపడం వలన ప్రమాదాలు జరిగి జరిగే అవకాశం ఉంది. ఇటువంటి విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి, సాధ్యమైనంత వరకు పిల్లలను కట్టడి చేసుకోవాలని సూచించారు. న్యూ ఇయర్ సందర్భంగా "డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసేందుకు, అతివేగం/ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు, త్రిబుల్ రైడింగ్ నడిపే వారి కొరకు ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నది. అన్ని కూడళ్లలో బారికేడ్లు ఏర్పాటు న్యూసెన్స్ చేసే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. 31వ తేదీ అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ పౌరులను అసౌకర్యం కలిగే విధంగా తిరిగే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి తమ వేడుకలను అర్ధరాత్రి ఒంటిగంట లోపు పూర్తిచేసుకుని తమ తమ ఇళ్లకు వెళ్లాలని కోరారు.

అంతేకాకుండా నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బందికలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసినా, లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా ఆనందంగా జరుపుకోవాలని సీఐ కోరారు.

# 30న నల్గొండలో జరిగే బహిరంగ సభ ను జయప్రదం చేయండి

బోనకల్: ప్రభాతవార్త,,



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ఈ నెల 30వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నల్లగొండలో భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనంద్ రావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సీపీఐ ముఖ్య నాయకుల సమావేశం సీపీఐ మండల సహాయ కార్యదర్శి జక్కుల రామారావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద రావు మాట్లాడుతూ...తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కేంద్ర బిందువైన ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున కళాశాల మైదా నంలో ఉత్సవాల ప్రారంభ సభ జరగనుందని అన్నారు. ఈ సభకు ప్రధాన వక్తలుగా సిపిఐ జాతీయ ప్రధానకార్యదర్శి డి.రాజా, మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు హాజరై ప్రసంగించనున్నారని తెలిపారు. వీరితో పాటు సీపీఐ అనుబంధ ప్రజా సంఘాల రాష్ట్ర, 99 వసంతాలు పూర్తి చేసు కుని శతాబ్దిలోకి అడుగు పెట్టిన సిపిఐ దేశ స్వాతం త్రోద్యమం మొదలు స్వాతంత్రం అనంతరం అంతరాలు లేని సమాజమే లక్ష్యంగా అనేక సమరశీల పోరాటా లను నిర్వహించడం ద్వారా దేశ, రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేసిందన్నారు. శతాబ్ది ఉత్సవాల స్ఫూర్తితో పీడిత, అట్టడుగు వర్గాల ప్రజలకు మరింత చెరువయ్యే విధంగా మండలంలోని ప్రతి పల్లె పల్లెకు, గడప గడపకు సిపిఐ నినాదంతో పునరంకితం కానున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన్ పవన్, సిపిఐ నాయకులు ఏనుగు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో కొత్తపల్లి కృష్ణారావుకు పురస్కారం



కామేపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:

ప్రపంచ తెలుగు రచయితల 6వ మహాసభలలో ఖమ్మం పట్టణానికి చెందిన కొత్తపల్లి కృష్ణారావు "తెలుగు వెలుగై ప్రసరించాలి" అన్న కవితకు ప్రముఖ కవులు రసరాజు,భువనచంద్ర చేతుల మీదుగా సత్కారం ఆదివారం అందుకున్నారు.విజయవాడ కొత్తపేట కెబిన్ కళాశాల ప్రాంగణంలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ, మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్, విజయవాడ శాసన సభ్యులు సుజనా చౌదరిల చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం విజయవంతంగా ముగిసాయి.అనంతరం ఖమ్మం జిల్లా నుండి లెనిన్ శ్రీనివాస్, భూక్యా సత్యనారాయణ, కొత్తపల్లి కృష్ణారావు, కొంపెల్లి రామయ్య, 3వ సాహితీ వేదిక సమన్వయ కర్తలుగా వ్యవహరించారు.ఈ నెల 28,29 తేదీలలో విజయవాడ కొత్తపేట లోని కెబిఎన్ కళాశాల ప్రాంగణంలో కృష్ణా జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మహాసభలకు కవి, మిమిక్రీ కళాకారుడు,గాయకుడు అయిన కొత్తపల్లి కృష్ణారావు మహాకవి దాశరథి కృష్ణమాచార్య 3వ సాహితీ వేదికపై యువ కవి సమ్మేళనం నిర్వహించడం, సాహిత్య గోష్టుల్లో పాల్గొని తన కవితా గానాన్ని వినిపించారు.ఈ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో కొత్తపల్లి కృష్ణారావు వరుసగా 4వ సారి పాల్గొనడం విశేషం.కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 104 ఎస్పిహెచ్ఎస్ ఫార్మాసిస్ట్గా విధులు నిర్వర్తిస్తున్న కొత్తపల్లి కృష్ణారావును ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నెల్లూరి చందన, సిహెచ్ఓ సుధారాణి, సూపర్వైజర్ రాధాకృష్ణ, ఫార్మాసిస్ట్ ఎండి సిరాజ్, స్టాఫ్ నర్స్ పుష్పలత తదితరులు కొత్తపల్లి కృష్ణారావుకుఅభినందనలు తెలిపారు.

# నలుగురు పేకాటరాయుల అరెస్టు

మధిర డిసెంబర్ 29 ప్రభాతవార్త



మధిర మండలం మహాదేవపురం గ్రామంలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ.1810 లను, మూడు సెల్ ఫోన్లో ఉన్న స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ ఎస్సై ఎన్ సంధ్య తెలిపారు. మాది పురం గ్రామానికి చెందిన కనపర్తి నరసయ్య, కనపర్తి నారాయణ, ఎల్లయ్య, జినుగు కృష్ణమూర్తి అను వారిని అదుపులోకి తీసుకున్న ట్లు ఎస్ఐ తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన ఘనంగా విష్ణు సహస్రనామ పారాయణములు

మేళ్లచెరువు డిసెంబర్ 29 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, 14వ పాశురపఠనము, పారాయణములు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, అమ్మవార్లకు అష్టోత్తర శతనామ కుంకుమార్చన లు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, పల్లకీ సేవలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీరామ మందిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ దేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కందిబoడలో వేంచేసియున్న శ్రీభూనీళ సమేత శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియా నగర్లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి, నాగెండ్ల శంభిరెడ్డి, ఆలయాల అర్చకులు నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, తరుణ్దత్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, భక్తులు పాల్గొ న్నారు.

# కవి రచయిత "రావిరాల" కు పుడమి రత్న జాతీయ విశిష్ట పురస్కారం



మధిర డిసెంబర్ 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని కృష్ణాపురం సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ప్రముఖ కవి రచయిత రావిరాల బుచ్చయ్యకు పుడమి రత్న జాతీయ విశిష్ట పురస్కారాలను సత్కరించారు.ఖమ్మంలోని పుడమి సాహితీ వేదిక తెలంగాణ ఆరో వార్షికోత్సవ సందర్భంగా పుడమి సాహితీ వేదిక ఖమ్మం మరియు మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సమితి ఖమ్మం సంయుక్తఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చేస్తు న్న పుడమి సాహిత్య వేదిక అధ్యక్షుడు బాల్ రెడ్డి, మానవ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షురాలు హేమావతి పద్మశ్రీ వనజీవి రామయ్య భక్త రామదాసు పదవతరం వారసుడు మనవడు శ్రీనివాసులు చేతుల మీదుగా బుచ్చయ్యకు జాతీయ విశిష్ట పురస్కారాన్ని శాలువా, జ్ఞాపిక, సర్టిఫికెట్ తో ఘనంగా సత్కరించడం జరిగింది. రావిరాల బుచ్చయ్యకు జాతీయ విశిష్ట పురస్కారం లభించడంతో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ కే శ్రీనివాసరావు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

వీణవంక, ప్రభాత వార్త:

క్రీడాకారులకు క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెంపొందుతాయని బీజేపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్, యువ చైతన్య (ఫ్రెండ్స్) యూత్ క్లబ్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, షాట్ పుట్ పోటీలను ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, నరసింహారాజు, సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు కన్న రమేష్ లు కలిసి ప్రారంభించారు. సుమారు 20 క్రీడా జట్లతో పాటు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

# హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

*కేసముద్రం రూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

మండలంలోని ఇంటికన్నె హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల నుండి విశిష్ట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు నలమాస సందీప్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటి వరకు 30కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 100కిలోల బియ్యం చొప్పున అందజేయడం జరిగిందన్నారు. ఫౌండేషన్ సభ్యులందరం కలసి ప్రతి నెల రూ.100 వేసుకొవడం జరిగిందని ఇప్పటి వరకు రూ.1,55,000/- పేద ప్రజల కోసం ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు ఎం.డి షరీఫ్, ప్రధాన కార్యదర్శి హరీష్, గంధసిరి మల్లేష్, నరేష్, రాజశేఖర్, నరేష్,



సంతోష్, రమేష్, జగన్, సాయిరాం, రంజిత్, సాయి, జీవన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్‌డీలర్ నియామకంలో జాప్యం

*కేసముద్రం, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

మండలంలోని ధనసరి గ్రామంలో శాశ్వత రేషన్ డీలరును నియమించాలని ఆ గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పదేళ్ల క్రితం ఇక్కడి రేషన్‌షాపు డీలరు కడారి చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందగా అప్పటి నుండి ఇప్పటి వరకు మళ్లీ శాశ్వత రేషన్‌డీలరు నియామయం చేపట్టలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రేషన్ డీలర్ మృతి తర్వాత అదే గ్రామానికి చెందిన ఓ మహిళకు రేషన్ దుకాణం నిర్వహణ భాధ్యతను అప్పగించగా నాలుగేళ్లుగా ఆమె ఆధ్వర్యంలో రేషన్ పంపిణి జరుగుతోంది. కాగా అదే గ్రామానికి చెందిన ఓ అనధికారిక వ్యక్తి తన పలుకుబడితో ఆ మహిళను పక్కకు పెట్టించి తానే రేషన్ డీలర్ అవతారమెత్తి రేషన్ దుకాణం నిర్వహిస్తుండడం గ్రామస్తులను ఆశ్చర్యానికి గురి చేసింది. రేషన్ దుకాణం బోర్డు కూడా లేకుండా షాపు నిర్వహిస్తున్న తీరు ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై రేషన్ దుకాణ నిర్వహణను ప్రైవేటు వ్యక్తులకు ఎలా అప్పగిస్తారని, దీనిపై చర్యలు తీసుకోవాలని గత సంవత్సరం అప్పటి సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయతి పాలకవర్గం తీర్మానం చేసి జిల్లా అధికారులను కోరినప్పటికీ స్పందన లేకపోవడంతో గ్రామ యువకులు దీనిపై కోర్టును కూడా ఆశ్రయించారు. ఈ క్రమంలో రేషన్ దుకాణ నిర్వహణ భాధ్యతను ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు లేదా డ్వాక్రా మహిళలకు అప్పగించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసిందని గ్రామస్తులు తెలిపారు. అధికారులు ఇప్పటికైనా కోర్టు ఆదేశాల మేరకు రేషన్ డీలర్ నియామక ప్రక్రియ చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా రేషన్ దుకాణ నిర్వహణను నిబంధనలకు విరుద్ధంగా అధికారులు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించి నోటిఫికేషన్ జారీ చేసి శాశ్వత రేషన్ డీలర్‌ను నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# జీపీ వర్కర్లను పర్మినెంట్ చేయాలి

*కొత్తగూడ డిసెంబర్ 29 ప్రభాతవార్త :*

.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12000 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సుమారు 60 వేల మంది గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(గిగీది। అనుబంధంబీ106)రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం గంగారం, కొత్తగూడ మండలాల గ్రామపంచాయతీ వర్కర్స్ నిర్మాణ సమావేశం గుండె శీను అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కోసం తమ జీవితంను క్రొవత్తిలా కరిగించి జీపీ సిబ్బంది సేవ చేస్తున్నారని అన్నారు. 51వ జిఓను సవరణ చేసి 2024 జనాభా కు అనుగుణంగా సిబ్బంది సంఖ్య ను పెంచాలని అన్నారు. ఉన్న వారిపై పని భారాన్ని తగ్గించాలని అన్నారు. పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలని, ఒకటో తారీఖున అందరికి జీతాలు ఇచ్చినట్టుగా గ్రామపంచాయతీ సిబ్బందికి ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. జీపీ సిబ్బంది జేఏసీ అధ్యర్యం లో దశల వారి ఉద్యమం చేసినా ప్రభుత్వం స్పందించటం లేదని అన్నారు. ప్రభుత్వం మొండి వైఖరి విధానడాలని లేదంటే పతనం తప్పదాన్నారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరించి పెట్టుబడిదారులకు సామ్రాజ్యవాదులకు అనుకూలంగా చట్టాలను మార్చటం దేశద్రోహం అని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక



విధానాలపై సమరశీల పోరాటాలు ఐక్యంగా నిర్వహించాలని అన్నారు . కొత్తగూడెగంగారం సంయుక్త మండలాల నూతన కమిటీ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జాయింట్ మండల నూతన కమిటీ15 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండే శ్రీను ఉపాధ్యక్షులుగా మిట్టపల్లి రవి, బచ్చల నరేష్, ప్రధాన కార్యదర్శిగా ఈసం కాంతారావు సహాయ కార్యదర్శిగా, చింత సంజీవ ఈక వెంకటేష్, కోశాధికారిగా బానోతు అశోక్, కార్యవర్గ సభ్యులుగా చింత యాకయ్య, లేదల్ల రాకేష్, సంగే రాజ కొమరయ్య, దనసరి సమ్మయ్య, మిడతపల్లి మహేష్, ఎర్ర రామచందర్, గూడెల్లి రవి, బొక్క ప్రశాంత్ తదితరులు ఎన్నికైనారు. ఇంకా ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా నాయకులు లేదల్ల రాజు, రైతు సంఘం నాయకులు కంగాల పాపయ్య తదితరులు సందేశాలు ఇచ్చారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో మనుస్మృతికి వ్యతిరేకంగా పోరాడుదాం

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 29 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ మొదటిగేటు వద్ద డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ (డీఎస్ఏ) రాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో కేయూ మొదటిగేటు వద్ద మనుస్మృతి ప్రతులు దహనం చేశారు. ఈసందర్భంగా డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కె.శ్రావణ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రశ్నించడం నేరమా అని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో భగత్‌సింగ్ స్టూడెంట్స్ మోర్చా (బీఎస్ఎం) ఆధ్వర్యంలో డిసెంబర్ 25న మనుస్మృతి వ్యతిరేక శాంతి సమావేశం నిర్వహించే క్రమంలో మనువాద హిందూ మతోన్మాద గుండాలు బెనారస్ హిందూ యూనివర్సిటీ గార్డ్స్ ముసుగులో పదమూడు మంది బిఎస్ఎం విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులపై మోపిన అక్రమ కేసులను ఉపసంహరించుకొని వారిని వెంటనే విడుదల చేయాలని ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా, రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన హిందూ బెనారస్ యూనివర్సిటీగార్డ్స్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. డిఎస్ఏ రాష్ట్ర కో కన్వీనర్ ఎం.గణేష్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగ ప్రజాస్వామ్య దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛకై నినదించి విద్యార్థి, ప్రజాహక్కులకై గొంతెత్తే విద్యార్థి సంఘనాయకులపై దాడిచేసి అక్రమ కేసులు బణాయించడం అంటే ప్రజాస్వామ్య దేశంలో పౌర, జీవించే హక్కులను హరించడమే అవుతుందని కాబట్టి ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోనే ప్రధానబాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఏ నాయకులు ఉప్పుల శివ, కె.శివ సునీల్, శంకర్, సంజయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.






## పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

*కేసముద్రం, డిసెంబర్ 29, ప్రభాతవార్త*



పద్మశాలి సంఘం కేసముద్రం మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికలో మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా దాసరి శ్రీనివాస్, కాముని కుమారస్వామి, కోషాధికారిగా బొద్దుల సురేందర్‌లను ఎన్నుకున్నారు. కేసముద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో నిర్వహించిన ఈ ఎన్నికల ప్రక్రియలో మండలంలోని అన్ని గ్రామాల పద్మశాలీ కుటుంబాల వారు పాల్గొని కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేముల వెంకన్న, అల్వాల రామకృష్ణ, కోషాధికారి పెండెం రమేష్, కేసముద్రం పట్టణశాఖ అధ్యక్షుడు చిట్యాల వీరన్న, యూత్ అధ్యక్షుడు చలమల్ల కిరణ్‌ప్రకాష్, సమ్మయ్య, శ్రీరాములు, రాజేష్‌కుమార్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

*గూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

మండలంలోని చక్రుతండాకు చెందిన కాయితోజు పద్మ అనే వివాహిత గొంతు క్యాన్సర్‌తో భాధపడుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం ఆ గ్రామ మాజీ సర్పంచ్ బానోతు మంగబాలీజీనాయక్ తన వంతు సాయంగా రూ.5వేలు అందజేసారు. ఈమేరకు ఆదివారం పద్మను పరామర్శించి ఆమె భర్త చంద్రయ్యకు ఆ మొత్తాన్ని అందజేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రామచంద్రు, లింబా, నరేష్, చంద్రు, కిషన్, భీమా, ఉమ, అనిల్, యాకుబ్ పాల్గొన్నారు.

## కోతులు పట్టిస్తున్న కొమ్మాలుకు అభినందన

*గూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త*



గూడూరులో గత కొంతకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న కోతుల బెడద నివారణకు ఇటీవల కొన్ని రోజులుగా స్వంత డబ్బు వెచ్చించి స్వచ్ఛందంగా కృషి చేస్తున్న మాజీ వార్డు సభ్యుడు, కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు నాయక్‌ను పట్టణంలోని ఎస్సీ కాలనీవాసులు అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈమేరకు ఆదివారం ఎస్సీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా కొమ్మాలును ఆహ్వానించి ఆయన అందిస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులతో పాటు కాలనీ మహిళలతో సహా పలువురు పాల్గొన్నారు.

## కేయు పురుషుల ఖోఖో జట్టు ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 29 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ పురుషుల ఖోఖో జట్టును ఎంపిక చేసినట్లు క్రీడాకార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు. తమిళనాడులోని సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడులో జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని క్రీడా కార్యదర్శి తెలిపారు. క్రీడాకారులకు కేయూ వైస్ ఛాన్సులర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అభినందనలు తెలిపారు.



# వైద్యసేవలు ప్రణాళిక బద్ధంగా విస్తృతపర్చాలి

**- నిర్ణీతవ్యవధిలో నివేదికలు అందించాలి**

**- జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి మల్లిఖార్జునరావు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
జిల్లాలో వైద్యసేవలు అందించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి మల్లిఖార్జునరావు తెలిపారు. కలెక్టర్ కార్యాలయం ప్రధాన మీటింగ్ హాల్ లో జిల్లాలోని ప్రోగ్రామ్ ఆఫీసర్లు, ఉప వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్లు ఎంఎల్‌హెచ్‌పీలతో వివిధ జాతీయఆరోగ్య కార్యక్రమాలపై, ఆరోగ్య సూచికలపై శనివారం



వివరణాత్మక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూవైద్యసేవలను మరింతగా విస్తృత పరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంఓలను ఆదేశించారు. జిల్లాలోని అన్ని పీహెచ్‌సీలలో వందశాతం ఇమ్యునైజేషన్ సేవాలందించాలన్నారు. ఇమ్యునైజేషన్ సెషన్స్ యొక్క ఆన్‌లైన్ అప్‌డేట్ వెంటనే యు-విన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయబడుతుందన్నారు. ఆన్‌లైన్ పోర్టల్‌లలో అన్నిఆరోగ్య సూచికల డేటాను ఎప్పటికప్పుడు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఎఎన్‌సీ రిజిస్ట్రేషన్లలో శాతం పెరుగుదల ఉండాలని అలాగే రాష్ట్రంలో జిల్లాను ప్రథమస్థానంలో ఉంచేందుకు అన్నిసూచికలలో పనితీరును మెరుగుపరుచు కోవాలన్నారు. సౌకర్యాలను సందర్శించే రోగులపట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు. ప్రతి ఆశా క్షయవ్యాధి నిర్ధారణకు అనుమానితుల నుండి కనీసం 3నమూనాలను సేకరించాలన్నారు. పీహెచ్‌సీలలో డెలివరీలను మెరుగుపరచాలని, ప్రభుత్వ డెలివరీలను పెంచడంద్వారా సాధారణ ప్రసవాలశాతం పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఉపవైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, పి. హెచ్. సి. డాక్టర్‌లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో గాలింపు చర్యలు చేపట్టిన అధికారులు

**-ఎట్టకేలకు ఖానాపూర్ మండలం మీదుగా పాఖాల అడవిలోకి పెద్దపులి**

**-ఊపిరిపీల్చుకున్న మండల ప్రజలు**

**-భయాందోళనకు గురికావద్దన్న అధికారులు**

*నల్లబెల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త*
గత మూడు రోజులుగా మండలంలోని మేడపల్లి, కొండాపూర్ సమీపంలోని గ్రామాల నుంచి వచ్చిన పెద్దపులి మండలంలోని రుద్రగూడెం, ఒల్లెనర్స య్యపల్లి, మామిండ్లవీరయ్యపల్లి, నల్లబెల్లి మండల కేంద్రం శివారు నుండి కొండాయిల్‌పల్లి మీదుగా వ్యవసాయ భూముల నుండి పెద్దపులి సంచరించడాన్ని ఆ పెద్దపులి పాదముద్రల ద్వారా గుర్తుపట్టిన రైతులు, గ్రామాల ప్రజలు ఫారెస్టు అధికారులు సమాచారం అందుకోవడంతో విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు గత మూడు రోజులుగా పాదముద్రికలను గుర్తించి పెద్దపులి పాదముద్రికలే అని పేర్కొంటూ అటు పోలీస్‌శాఖ ఇటు అటవీశాఖ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. నిన్నటి ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం రుద్రగూడెం శివారు కాకతీయ



గురుకులం సమీపంలో గల నారక్కపేట గ్రామ పరిధిలోని చిట్టడివి ఏనేలో పెద్దపులి ఉన్నట్లుగా పేర్కొనడంతో ఇది గమణించిన పోలీస్‌శాఖ అధికారులు, అటవీశాఖ అధికారులు ఆదివారం ఉదయం నుండి ముమ్మరంగా డ్రోన్ కెమెరాల ద్వారా జల్లెడ పట్టే విధంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఆదివారం ఉదయం నారక్కపేటచిట్టడివి మీదుగా కొండాయిల్‌పల్లి వైపు కెనాల్‌వద్దకు పెద్దపులి వెళ్లినట్లు పాదముద్రికలు కనిపించడంతో వాటి ఆదారంగా ఆ పెద్దపులి ఎస్సారెస్పీ కెనాల్ వెంట నర్సంపేట మండలం ఇటుకాపల్లి ఊరి శివారు నుండి ఖానాపూర్ మండలం అశోక్‌నగర్ శివారు నుండి పాఖాల అడవిలోకి వెళ్లినట్లు అటవీశాఖ పోలీస్ శాఖ అధికారులు గుర్తించారు. గత మూడు రోజులుగా పెద్దపులి మండలంలో సంచరిస్తుందన్న విషయంతో బిక్కుబిక్కుమంటూ భయాందోళనకు గురైన మండల ప్రజలు ఆదివారం సాయంత్రం ఊపిరిపీల్చుకున్నారు. పోలీస్‌శాఖ, అటవీశాఖ అధికారులు ఎప్పటికప్పుడు ఆయా గ్రామపంచాయతీల పరిధిలో ఇటు రెవిన్యూశాఖ, అటుపంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో దండోరా వేయించి ప్రజలను అప్రమత్తం చేయడంతో పెద్దపులి భారినుండి ప్రజలను రక్షించిన అధికారులుగా మండల ప్రజలు పేర్కొన్నారు. ఏదేమైనప్పటికి మండలంలోని పెద్దపులి సంచారం పాఖాల అడవిలోకి చేరడంతో పెద్దపులి కథ పరిసమాప్తమైనది.

**-ఫేక్ వీడియోతో మండల ప్రజల ఆందోళన....**

శనివారం సాయంత్రం నుండి ఆదివారం మధ్యాహ్నం వరకు కొంత మంది సామాజిక మాధ్యమాలలో గత మూడు సంవత్సరాల క్రితం శ్రీశైలం అడవుల్లో పెద్ద పులి సంచరించడాన్ని అటవీశాఖ అధికారులు వీడియోల ద్వారా పంపించిన విషయాన్ని నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం గ్రామ శివారు కాకతీయ గురుకులం వెనుకాల పెద్దపులి సంచరిస్తున్నట్లుగా పేర్కొంటూ కొంత మంది సామాజిక మాధ్యమాలలో ఆ వీడియోను పంపించడంతో మండల ప్రజలు ఆందోళన చెందారు. ఈ విషయం వాట్సాప్‌ల ద్వారా మండలంతో పాటు జిల్లా మొత్తం దావణంలా వ్యాపించడంతో అటవీశాఖ, పోలీస్‌శాఖ అధికారులు ఇది ఫేక్ వీడియో అంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. సామాజిక మాధ్యమాలలో ఇలా తప్పుడు వీడియోలను పంపించి ప్రజలను ఆందోళన, భయాందోళనకు గురిచేస్తే వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ వీ. గోవర్ధన్ పేర్కొన్నారు.

# రజకులలకు పెద్దపీట వేయాలి

**- ప్రొపెసర్ కంచె ఐలయ్య**

*జనగామ, డిసెంబరు 29 ప్రభాతవార్త :*
రజకులకు సంక్షేమ పథకాలలో పెద్దపీట వేయాలని ప్రొపెసర్ కంచెఐలయ్య అన్నారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మూడో మహాసభ జనగామ పట్టణంలోని ఎన్ఎంఆర్ గార్డెన్స్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన మూడో మహాసభ జిల్లాఅధ్యక్షులు ఎదునూరి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా మహాసభకు ముఖ్యఅతిథులుగా ప్రొఫెసర్ కంచెఐలయ్య, బాలప్పస్వామి, డాక్టర్ శ్రీనివాస్ స్వామీజీ హాజరయ్యారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, పెన్షన్



సదుపాయం కల్పించాలని, వృత్తిదారులకు సంక్షేమ పథకాలు పెద్దపిట్ట వేయాలని స్థానిక సంస్థల్లో రజకుల బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, స్త్రీలను రక్షణచట్టం కల్పించాలని వివిధ అంశాలపై భవిష్యత్తు కార్యాచరణపై మహాసభలో డిమాండ్లను ప్రతిపాదించారు. అదేవిధంగా మరొకసారి నూతన రాష్ట్ర అధ్యక్షులుగా ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం జాతీయ అధ్యక్షులు నడిమిటి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో 11రాష్ట్రాలలో రజకులు ఓబీసీగా ఉండడం చాలాబాధాకరమని, ఆర్థిక రాజకీయ సంక్షేమాలు వెనుకంజులో ఉన్నారని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆలోచించి ఎస్సీలో చేర్చాలని, అదేవిధంగా సంక్షేమ పథకాలకు పెద్దపిట్ట వెయ్యాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయం ఆలోచించి తెలంగాణలో తక్షణమే ఎస్సీ అంశాన్ని అసెంబ్లీ తీర్మానంచేసి కేంద్రానికి పంపించాలన్నారు. ప్రొఫెసర్ కంచె ఐలయ్య మాట్లాడుతూ వారు ఉతికిన బట్టలను నాయకులు వేసుకుంటున్నారు కానీ వారి కష్టాలని అర్థం చేసుకోవట్లేదని, యూనివర్సిటీ అని కోటి ఉమెన్స్ కాలేజ్‌కు నామకరణం చేయడం రానున్న రోజుల్లో చాకలి కులస్తులకు సంక్షేమ పథకాలకు పెద్దపీటవేస్తూ అభివృద్ధి దిశగా వారిని నడపాలని ప్రభుత్వాన్ని కోరుతానని హామీ ఇచ్చారు. సభలో అన్ని జిల్లాల కమిటీ సభ్యులు, అధ్యక్షులు, మహిళలు వృత్తిదారులు పాల్గొన్నారు.

# రామప్పని సందర్శించిన యుఎన్ఆర్ఎస్ఎన్ఈఆర్

*ములుగు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :*



యునైటెడ్ నేషన్స్ రిసోర్స్ సెంటర్ నార్త్ ఈస్టర్ రీజియన్ తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో నిన్న కాకతీయ యూనివర్సిటీలో రెండు రోజుల సెమినార్ ప్రారంభమైంది దీనిలో భాగంగా రెండవ రోజు మిషన్ నాలెడ్జ ప్రోగ్రాం కింద కాకతీయ కట్టడాలను యునెస్కో నార్త స్టాండ్ రీజియన్ టీం విజిట్ చేయడం జరిగింది వేయి స్తంభాల గుడి వరంగల్ కోట మరియు రామప్ప దేవాలయాన్ని ఈ సందర్భంగా సందర్శించారు ముఖ్య అతిథి డాక్టర్ అశ్విని శర్మ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ యునైటెడ్ నేషన్స్ రిసోర్స్ సెంటర్ గౌహతి అస్సాం మరియు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ధర్మపురి రాజ గోవింద్ ఆధ్వర్యంలో మిషన్ నాలెడ్జ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. దీనికి మిషన్ నాలెడ్జ ప్రోగ్రాం కి ఇంచార్జిగా డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ కాకతీయుల కట్టడాలు వాటి ఆవశ్యకత కన్స్ట్రక్షన్ టెక్నాలజీ గురించి వివరించారు అశ్విని శర్మ మాట్లాడుతూ సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ లో భాగంగా పర్యాటక సాంస్కృతిక వారసత్వ సంపదలను భావితరాలకు అందిస్తూ వాటిని ప్రొటెక్ట్ చేస్తూ వాటి ద్వారా నాలెడ్జ ని విజిటర్ విజిటర్స్ కి అనాలెడ్జిని అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యునెస్కో నార్త్ రీజియన్ ప్రతినిధులు మారం మీ గోస్వామి శశి బహదూర్య మరియు ఢిల్లీ ఉత్తర ప్రదేశ్ ఆంధ్ర ప్రదేశ్ అస్సాం సంబంధించిన రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

# డ్రగ్స్‌పై పోరాటానికి ప్రతీఒక్కరూ ముందడుగు వేయాలి

**- డీసీపీ రాజమహేంద్రనాయక్**

*జనగామటౌన్, డిసెంబరు 29 ప్రభాతవార్త :*




ప్రతీ ఒక్కరూ డ్రగ్ పై పోరాటం చేయడానికి ముందుకు రావాలని జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ పిలుపునిచ్చారు. జనగామ జిల్లా బతుకమ్మ కుంటలో జనగామ సీఐ పి. దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కెఎన్ఆర్, ఫ్రీడంఆయిల్ సౌజన్యంలో డ్రగ్‌పై అవగాహన రన్ అండ్ రైడ్‌ను ఏసీపీ కె. పార్థసారథితో కలిసి జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు కూడా డ్రగ్స్‌పై పోరాటం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కేవలం పోలీసులు కాకుండా ప్రతీ ఒక్కరు కూడా సోషల్ రెస్పాన్స్ బులిటీతో డ్రగ్స్‌పై నియంత్రణకు తోడ్పడాలని తెలిపారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఏ చిన్న సమాచారం ఉన్నా పోలీసులకు తెలియచేయాలని, అట్టి సమాచారం తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియచేశారు. ప్రతీ ఒక్కరుకూడా దేశంకోసం సమాజంకోసం నిబద్ధతతో ఉండాలని ఈసందర్భంగా డీసీపీ యువతతో ప్రతిజ్ఞ చేయించారు. యువతలో మత్తుపదార్థాల మీద ఒక అవగాహన కొరకు తనవంతుగా నేను ప్రతీ ఒక్కరిలో దీని గురించి మాట్లాడుకునే విధంగా దీనివల్ల కలిగేనష్టాల గురించి డీసీపీ, ఏసీపీలు అవగాహన కల్పించారు. వారితోపాటు సహకరించిన స్పాన్సర్స్ ఉప్పల ఫౌండేషన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు వారి అభిప్రాయాలను వ్యక్తంచేశారు. సే ఎస్ టు లైఫ్ సే నోటు డ్రగ్స్ అనే ఈ కార్యక్రమాన్ని ఘన విజయవంతం చేసినందుకు జనగామ ప్రజలు, పోలీస్ సిబ్బందికి, మా స్పాన్సర్స్ ఉప్పల ఫౌండేషన్, మేకల వెంచర్స్, ఫ్రీడం ఆయిల్, ఆల్ ఇండియా వైశ్య ఫౌండేషన్, లయన్స్‌క్లబ్, గాయత్రి కాలేజీ యాజమాన్యానికి జనగామ అవేర్నేస రన్ అండ్ రైడ్ సభ్యులు ధన్యవాదాలు తెలియచేశారు.

